ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T)
భీమునిపట్నం

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly e-Magazine**

సంపుటి 2 | నవంబరు 2023 | సంచిక 4



రాజ్యాంగ దినోత్సవం




శెభాష్ నాగజ్యోతి టీచర్



జాతీయ విద్యా దినోత్సవం







**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

## లోపలి పేజీలలో


| | |
|---|---|
| సంపాదకీయం | 2 |
| Folk Dance & Role Play | 3 |
| బాక్సింగ్‌లో సత్తా | 4 |
| ప్రపంచ గుడ్డు దినోత్సవం | 5 |
| ఇంటర్నేషనల్ చాంపియన్ జ్యోతి | 6 |
| బాలల సైన్స్ కాంగ్రెస్ | 7 |
| రాష్ట్ర విద్యా ఆచీవ్‌మెంట్ సర్వే | 8 |
| మన రాజ్యాంగం మనకు రక్ష | 9 |
| ఉత్సాహంగా సంకల్పం | 10 |
| DIET in Press | 11 |
| బాలికా దినోత్సవం వేడుకలు | 12 |
| భారత రాజ్యాంగ రచనలో | 13 |
| మన చినసూరి పద్యాలు | 16 |
| బాన సంచా కథ | 17 |
| బాల గేయాలు | 19 |
| డైట్‌లో ఖాధీ దినోత్సవం | 20 |
| Holy Man - Story | 21 |
| రెడ్ రిబ్బన్ పోటీలు | 22 |
| Teachers Professional Develpment | 23 |
| జ్ఞానజ్యోతి DRP ల శిక్షణ | 25 |
| డైట్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం | 27 |
| డైట్‌లో ఐక్యతా దినోత్సవం | 28 |


## ప్రిన్సిపాల్ సందేశం



విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు. ఉపాధ్యాయులు పిల్లలను రేపటి పౌరులుగా తయారు చేయడంలో నిమగ్నమైన మీ అందరికీ అభినందనలు. అక్టోబర్ నెలలో 'జ్ఞాన జ్యోతి 120 రోజుల సర్టిఫికెట్ కోర్సు' కొరకు డిఆర్పిల శిక్షణలో డైట్ భాగస్వామ్యం పొందింది. అంగన్వాడీ కార్యకర్తలను ఈ.సీ.సీ.ఈ. ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దడానికి కావలసిన సామర్థ్యాన్ని డిఆర్పిల్లో నిర్మించి పెంపొందించడం జరిగింది. డైట్లో మన బడి నాడు-నేడు పనుల్లో భాగంగా సుందరీకరణ పనులు కూడా చేపట్టడం జరిగింది. త్వరలో డైట్ ప్రాంగణం మరింత సుందరంగా సోభాయమానంగా తీర్చిదిద్దాలని ఆశపడుతున్నాం. ఈ నవంబర్ నెలలో సబ్జెక్టు స్కూల్ కాంప్లెక్స్ లను బలోపేతం చేయడానికి ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (LIP) విజయవంతంగా అమలు జరగడానికి తగు ప్రణాళికలు శుద్ధ పరచడమైనది. 2023 నవంబరు ఆరో తేదీ నుండి స్కూల్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లకు ఐదు సబ్జెక్టుల వారీగా డైట్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అనంతరం వారు స్కూల్ కాంప్లెక్స్ కు అనుసంధానించబడిన అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల సబ్జెక్టు టీచర్స్ కు అభ్యసన అభివృద్ధి కార్యక్రమం పై శిక్షణ ఇవ్వబోతున్నారు. అందుచేత డిసెంబర్ నుండి అభ్యసన అభివృద్ధి కార్యక్రమం (LIP) మరింత పకడ్బందీగా పాఠశాలల్లో అమలు జరుగుతుందని ఆశిస్తున్నాం. అక్టోబర్ 2 న డైట్ (TTC) పూర్వ విద్యార్థుల సమ్మేళనం డైట్ లో నిర్వహించారు. 43 ఏళ్ల క్రితం ఇక్కడ చదివిన వారు మరలా కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఈ నవంబర్ నెలలో అనేకమంది ఉపాధ్యాయులను ఎల్.ఐ.పి. శిక్షణ ద్వారాను, కళా ఉత్సవ నిర్వహణ ద్వారాను కలువబోతున్నందుకు ఆనందంగా ఉంది.

........ *ఎల్. సుధాకర్,* ప్రిన్సిపాల్.

**Bheemili DIET Samachara Sravanthi Monthly e-Magazine**
November 2023

**Editorial Board**

Chief Editor
**Sri. L. Sudhakar,**
Principal

Editor & Making
**Sri. Ravi Gotteti,**
Lecturer in ICT & Phil.

**Members**

Smt. J. Madhavi,
Lecturer
Smt. M. Mahalakshmi
Lecturer
Sri. S. Thrinadha Rao
Lecturer

Kum. Chandrika,
Student Teacher
Kum. R. Shyamala,
Student Teacher
Kum. Ch. Swathi,
Student Teacher
Kum. G. Mounika,
Student Teacher

**Photographer:**
Mr. Kamal Nadh,
Student Teacher

# సంపాదకీయం

ఉమ్మడి జిల్లా విద్యార్థులందరకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు. జాతియ విద్య దినోత్సవం, రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు. బాలల సంక్షేమంకోసం ప్రభుత్వం ఎన్ని పథకాలు అమలుపరుస్తున్నావారిపై దాడులు, అకృత్యాలు ఆగడంలేదు. బాలల సంరక్షణ పాఠశాలలోనే ప్రారంభం కావలి. పాఠశాల అత్యంత భద్రమైన ప్రదేశమనే నమ్మకం పిల్లలలో కల్పించడంతో పాటు తన ఎదుగుదలకు ఇదే నిచ్చెనగా నిలవాలి. జాతీయ జనాభా విద్య కార్యక్రమలో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను ప్రోత్సాహించే విధంగా జిల్లా స్థాయి జానపద నృత్యాలు, రూల్ ప్లే పోటీలు ఉల్లాస భరితంగా డైట్ లో నిర్వహించడం జరిగింది. పాల్గొన్న వారందరకు అభినందనలు. నవంబరు 26 న రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రభుత్వం శారిరమైతే, రాజ్యాంగం ఆత్మ వంటిది. ప్రస్తుత పరిస్టితులలో రాజ్యాంగ విశిష్టత ద్విగినికృతమవుతున్నా రాజ్యాంగ వ్యతిరేక శక్తుల ప్రభావం కూడా పెరుగుతున్నది. సమానత్వ హక్కుకు భంగకరంగా ప్రవర్తిస్తున్నారు. రాజ్యాంగ సూత్రాలు విద్యార్థి దశ నుండే అలవడే విధంగా పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులు చేయగలగాలి. భారతీయ భాష ఉత్సవాలు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో స్కూల్స్ లో నోర్వహించడం జరుగుతుంది.దీనిద్వారా పిల్లలకు భారతీయ భాషల పట్ల మక్కువ అవగాహన, తద్వారా జాతీయ సమైక్యత భావన అభివృద్ధి చెందుతుంది. నవంబరు నెలలోనే జిల్లా స్థాయి కళా ఉత్సవ్ నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. త్వరలో తేదీలు ప్రకటిస్తాము. ఉపాధ్యాయుల, విద్యార్థుల రచనలు, వ్యాసాలను పత్రిక ఆహ్వానిస్తుంది.

*.....రవి గొట్టేటి*
*ఎడిటర్*






NCERT conducts competitions in Folk Dance & Role Play exclusively for the students of government schools. These competitions are to promote interest improve Life skills in children to success in their life and to know about their cultural and traditions and the art forms, which shows the wonderful unity in diversity of India and cultural heritage. The national educational



policy (NEP) 2020 also focused om using integration of art as pedagogy for class room transaction and promotion of our culture. 8th and 9th class students are allowed for folk dance 5-6 members in 4-6 minutes of time using appropriate costumes. Whereas Role play is only for 9th class, without costumes under 4-6 minutes of time. Folk dances of the local language with the with the script of English/Hindi to the jury. The role play must be in English/Hindi. These are conducted under school level, Mandal/Block level. District level, State level and in National Level



National Folk Dane and Role Play competition under Population Education project in district level was conducted on 12.10,2023 at 10 am in DIET, Bheemunipatnam, Visakhapatnam. The Programme was inaugurated by Sri. L. Sudhakar, Principal. He explained the themes, rules & regulations of the competition along with the use of folk dances and role plays. The total programme was organised and conducted by the vice-Principal of the DIET Sri Gotteti Ravi. The Lecturers of DIET Smt. J. Madhavi, Sri S. Trinadharao acted as judges along with Sri D. Narasinha Murthy artist & Impact certified trainer.



Several teams of students with their guide teachers attended to the programme from the districts of Visakhapatnam and Anakapalli.



The beautiful smiles of students and experienced teachers made the auditorium colourful and lively. The folk-dance competition started at first 14 teams attended to participated under the themes of

1. Equal opportunity for boys & Girls
2. Role of joint family in child's development
3. Protection of Environment (RRRR)
4. Prevention of Substance Abuse
5. Healthy Relationship during Adolescence

After each performance the Judges and audience along with student teachers asked questions about the theme and the lyric & action in dance. The participants explained their thoughts on the questions. Each and every team performed their level best. All the themes are covered in folk dance by the participants.



Nice high tea with snacks to guide teachers to the student participants were served with affection. All were enjoyed their break with new introductions of other school students. The Folk dance performance continued up to lunch break. Delicious varieties of curries with sambar were served to all at right time. At sharp 1:30 pm the competitions started again with Role Play competition. 6 teams came to participate from the 3 districts. The given themes are

1. Growing up Health
2. Nutrition Food & Well-being
3. Personal Safety (physical, Mental, Emotional & Sexual)
4. Safe Use of Internet, Gadgets & Medial Literacy

5. Substance Abuse & its Causes and Prevention.



The innate abilities and hidden talents of the students were exposed in these roleplays Everyone enjoyed by watching them, calculated who will win the prize. The performances continued up to 4:00 pm. Now for the announcement of the results of the competitions & distribution of certificates. All are eagerly waited for the results. The experienced and talented judges gave their judgement and the vice Principal announced the results with encouragement.

The winners of the Folk dance are ZPH School students, Nadupuru, Pedagantyada mandal, Visakhapatnam district.

The winners of the Role Play are ZPH School students, Aripaka, Sabbavaram mandal, Anakapalli district.

Merit certificates were given to them with warm wished and participation certificates are also given to all the students not to discourage them. The planning and arrangements, conducting and the closing cermony was very much satisfactory to the participants and guide teachers. The total day was engaged with lively performances of the students and guidance of the teachers. It was a memorable experience to each and every person who attended the programme.

*B. RamaLakshmi* S.A. (English)
..... ZPHS, Aripaka, Sabbavaram Md., Anakapalli.




## అంతర్జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో సత్తా చాటిన గోపాలపట్నం సోదరులు

**నేపాల్ లో జరిగిన 66-67 కేజీల హెవీ వెయిట్ బాక్సింగ్ పోటీ లో అన్నయ్య షేక్ బషీర్, 33-37 కేజీ ల లో తమ్ముడు ఆరిఫ్ ప్రత్యర్థుల ను మట్టి కరిపించి ఛాంపియన్లు గా అవతరించారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వీరు పాఠశాల ఖ్యాతి నే కాదు భారత దేశ ప్రతిష్ట పెంచి విశాఖపట్నం పేరు విశ్వ వేదిక పై రెప రెప లాడించిన ఇద్దరు బాలలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. వి. ఎస్. వేణుగోపాల్ అభినందించారు. స్ఫూర్తి దాయాకమైన విజయం సాధించిన చిన్నారులు భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలి అని ఆకాంక్షించారు. వారి విజయం వెనుక కృషి చేసిన పి. డి మేడం శ్రీమతి. సత్యకళ గారిని కూడా ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల లో ఉపాధ్యాయులు అందరూ విజేతలను అభినందించింది వారి ఘనతలను కొనియాడారు వారి వెన్నుదన్ను గా ఉన్నా పీడీ గారిని ప్రశంసించారు.**










# డైట్ లో ప్రపంచ గుడ్డు దినోత్సవం

భారత దేశం గుడ్ల ఉత్పత్తిలో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్నా, వినియోగంలో మాత్రం 115 స్థానంలో ఉందని, అందుకే గుడ్డు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ గారు అన్నారు. భీమునిపట్నం డైట్ లో అక్టోబర్ 13 న ప్రపంచ గుడ్డు దినోత్సవం నిర్వహించారు. మొదటగా 1996 సంవత్సరంలో వియన్నాలో జరిగిన ఓ సమావేశంలో ఇంటర్నేషనల్ ఎగ్ కమిషన్ అక్టోబర్ రెండో శుక్రవారం ఎగ్ డే గా జరుపుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు. గుడ్డు తినడం గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి అవగాహన కల్పించడం, అలాగే గుడ్లు తినడం ద్వారా ఎలాంటి ఆహార పోషకాలు లభిస్తాయో అన్న వాటి గురించి తెలిపేందుకు ఈ 'ఎగ్ డే' ని జరుపుతున్నారన్నారు. రోగ నిరోధక శక్తిని పెంచడంలో గుడ్డును మించిన ఆహారం మరొకటి లేదని ఇప్పటికే తేల్చారని, కోడిగుడ్డులో డి-విటమిన్ అధిక మోతాదులో దొరుకుతుందని, పిల్లల ఎదుగుదలకు అవసరమైన ఆమ్లాలు, ప్రోటీన్లు శరీరంలో దెబ్బతిన్న బాగాలకు కణాల అభివృద్ధికి అవసరమయ్యే మాంసకృత్తులు పుష్కలంగా లభ్యమవుతాయని, కాబట్టి కళ్లకు అవసరమైన విటవిన్ 'ఏ', ఎముకలు, దంతాల వటుత్వానికి అవసరమైన ' డి' విటమిన్ ఇందులో అధికం గా ఉంటాయని అందరూ గుడ్లను తినాలని అన్నారు.

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తూటిపాల, మాకవరపాలెం లో అంతర్జాతీయ ఎగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెరుగుతున్న విద్యార్థులందరూ ప్రతిరోజూ ఒక గుడ్డు తినాలని గుడ్డు తింటే ఎంతో ఆరోగ్యంగా ఉంటారని అందుకనే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న గోరుముద్దలో భాగంగా




వారానికి ఐదు గుడ్లు ఇస్తున్నారని గుడ్డు సంపూర్ణ ఆహారం అని ఉపాధ్యాయులు సూచించారు. విద్యార్థుల Egg ఆకారంలో కూర్చోబెట్టి ప్రతి విద్యార్థి గుడ్డు తినాలి అనే ఆవశ్యకతను ఈ విధంగా ఉపాధ్యాయులు తెలియజేసారు.






**అంతర్జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు పతకాలు సాధించిన ఉపాధ్యాయిని నాగజ్యోతి**
*అభినందించిన పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్. సురేష్ కుమార్ IAS గారు.*

అనకాపల్లి జిల్లా రోలుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయినిగా పని చేస్తున్న శ్రీమతి పి.వి.ఎం. నాగజ్యోతి 2023 అక్టోబర్ 5 నుంచి 9 వరకు నేపాల్ లో జరిగిన అంతర్జాతీయ సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ పోటీల్లో నాలుగు పతకాలు సాధించి సత్తా చాటారు.



నాగజ్యోతి పవర్ లిఫ్టింగ్, 100 మీ. రన్నింగ్ పోటీల్లో బంగారు పతకాలు, డిస్కస్ త్రో, జావలిన్ త్రో పోటీల్లో రజత పతకాలు కైవశం చేసుకున్నారు. ఇంతటి ఘనతను సాధించి నేపాల్ నుండి తిరిగి వచ్చిన పి. వి. ఎం. నాగజ్యోతికి సహ ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు అభినందనలతో అపూర్వ స్వాగతం పలికారు.



ఈ సందర్భంగా నాగజ్యోతిని అక్టోబర్ 17 న సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయంలో పాఠశాల విద్యాశాఖ కమీషనర్ శ్రీ ఎస్. సురేష్ కుమార్ గారు అభినందించారు. ఖండంతారాల్లో కూడా క్రీడల్లో సత్తా చూపి మన విద్యాశాఖ, రాష్ట్ర, దేశ ఖ్యాతిని ఇనుమడింప జేయాలన్నారు. నాగజ్యోతిని స్ఫూర్తిగా తీసుకుని ఉపాధ్యాయులు క్రీడల్లో ప్రతిభ కనబరచాలని, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీరిదిదాలని కోరారు.


THE NEW SUNDAY EXPRESS | BRIGHTSIDE

02 VISAKHAPATNAM SUNDAY 15.10.2023

A TEACHER'S accomplishment from classroom to podium

45-yr-old Naga Jyothi becomes role model for her students as she bags international medals in four sports

Naga Jyothi, a 45-year-old English teacher of the Zilla Parishad High School at Rolugunta in Anakapalle district, has made a mark not only as an educator but also as a role model for her students. Her recent accomplishments at the Sanyukta Bhartiya Khel Foundation (SBKF) International Games 2023 in Nepal demonstrate her unwavering dedication. Jyothi has secured two gold medals in the 100-metre run and powerlifting and two silver medals in the javelin and discus throw.

"I have a passion for sports since my childhood and consistently engaged in various physical activities. Physical well-being is just as important as education and employment. Despite limited access to sports equipment in our village, I make it a point to practise regularly, at least twice a month, to stay in shape. Although I've been involved in athletics since my childhood, I have focused on powerlifting for past 4 to 5 years," she disclosed.

Explaining her approach to instilling physical activity in her students, she said, "Similar to the emphasis teachers lay on academic education, I am equally committed to encouraging my students to participate in extracurricular activities. These activities promote physical fitness, which in turn, enhances their mental well-being and fosters their interest in studies. When physical health is maintained, everything else falls into place." Jyothi's 19-year-old daughter Sahithi is also an accomplished athlete, having set over 30 records in swimming. Sahithi received the prestigious Jeevan Raksha Padak from former President Ram Nath Kovind.

Comparing the past with the present, Jyothi noted, "Unlike my school days when we lacked access to sports equipment, today's children have numerous resources for practice and participation in competitions. Moreover, there is a growing recognition of various sports, not limited to cricket, although there is room for more exposure. Children can leverage these opportunities to excel."

"Prominent sportspersons like PV Sindhu and others have gained widespread recognition and acclaim all across the nation. Their remarkable achievements have not only been celebrated but also officially acknowledged by various government bodies."

Revealing her future plans, Jyothi asserted that her priority has never been winning competitions but maintaining good health.

She intends to continue supporting her daughter and her students in pursuing sports while excelling in academics.

Be INSPIRED

ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీమతి పి. పార్వతి గారు, ఏపీ టెట్ జాయింట్ డైరెక్టర్ డా. మేరీ చంద్రిక గారు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ జి. భానుమూర్తి రాజు గారు తదితరులు పాల్గొన్నారు.

*1996-97 బ్యాచ్ కు చెందిన భీమిలి జిల్లా విద్య శిక్షణ సంస్థ పూర్వ విద్యార్థిని నాగ జ్యోతి నకు అభినందనలు DIET తరపున తెలియజేయుచున్నాము.*

# 31 వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ 2023

NATIONAL CHILDREN'S SCIENCE CONGRESS
A PROGRAM OF NCSTC – DST
GOVERNMENT OF INDIA

## విశాఖపట్నం జిల్లా స్థాయి పోటీలు నవంబరు 7 న

'జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్' విశాఖపట్నం జిల్లా స్థాయి కార్యక్రమము 07.11.2023 (మంగళవారం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉదయం గం. 9.00 నుండి నిర్వహించబడును. ప్రతి ఉన్నత పాఠశాల నుండి రెండు, ప్రాధమికోన్నత పాఠశాలల నుండి ఒక ప్రాజెక్ట్ తప్పనిసరిగా పాలోనవలెను. ప్రాజెక్టు రిపోర్టును క్రింది అంశాలతో తయారుచేసి రెండు కాపీలను తిసుకురవలెను.

1) ముఖ చిత్రం (కవర్ పేజీ)
- ప్రాజెక్టు శీర్షిక.
- గ్రూపు లీడర్ మరియు ఇతర సభ్యుల పేర్లు, చిరునామా.
- గైడ్ టీచర్ పేరు చిరునామా.

2) రిజిస్ట్రేషన్ ఫారం (ఫార్మ్ - ఎ).

3) సంక్షిప్త రిపోర్టు (ABSTRACT) 250 పదాల లోపు - ఆంగ్లంలో మాత్రమే రాయాలి.

4) విషయ సూచిన- అధ్యాయాలు, శీర్షికలు, పట్టికలు, చార్టులు, మ్యాపులు మొ|| వాటిని సూచిస్తూ పేజి నెంబర్లు.

5) పరిచయం - అధ్యయనం యొక్క పూర్వ పరిస్థితులు.

6) లక్ష్యాలు - స్పష్టీకరణలు.

7) పరికల్పనలు

8) ప్రాజెక్టు అవసరం.

9) ప్రాజెక్టు ప్రణాళిక

10) అధ్యయన పద్ధతి.

11) పరిశీలనలు.

12) దత్తాంశ సేకరణ మరియు అన్వయం, విశ్లేషణ.

13) ఫలితాలు.

14) ముగింపు.

15) సమస్య పరిష్కారం.

16) భవిష్యత్ ప్రణాళిక.

17) కృతజ్ఞతలు

18) పరిశీలన గ్రంథాలు.

పరిమిత సంఖ్యలో ఫొటోగ్రాఫ్లు, పట్టికలు, గ్రాఫ్లు మరియు చిత్రాలను వాడాలి.

ప్రాజెక్టు నిర్వహణలో జరిగిన కృషి ఫలితాలను రిపోర్టులో పొందుపరచాలి.

A-4 సైజు పేపర్ మాత్రమె వాడవలెను. రిజిస్ట్రేషన్ ఫారమును, గైడ్ టీచర్ / జిల్లా కో-ఆర్డినేటర్ నుండి పొందవచ్చును. ఈ ఫారంను తప్పకుండా ఆంగ్లంలోనే పూరించవలెను.

.........DISTRICT APCOST TEAM.

---

* ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం మనదే.

* రాజ్యాంగాన్ని చేతి రాతతోనే రాశారు. ప్రేమ్ బిహారీ నారాయణ్ రాయ్‌జాదా ఇటాలిక్ కాలిగ్రఫీ స్టైల్‌లో రాశారు. ప్రతి పేజీనీ కొందరు కళాకారులు అందంగా తీర్చిదిద్దారు. ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేతిరాతతో రాశారు.

* 'భారత దేశ ప్రజలమైన మేము' అనే ప్రవేశికతో మొదలయ్యే మన రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు 395 ఆర్టికల్లు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలుగా ఉంది.

* రాజ్యాంగం మూల ప్రతులను ఢిల్లీలో ఉన్న పార్లమెంటు భవనంలోని గ్రంథాలయంలో చూడొచ్చు. వీటిని హీలియం వాయువు నింపిన పెట్టెలో భద్రపరిచారు.

* మన రాజ్యాంగాన్ని 'బ్యాగ్ ఆఫ్ బారోయింగ్స్' అని సరదాగా అంటారు. జపాన్, ఐర్లాండ్ ఇంగ్లండ్, యూఎస్ఏ, ఫ్రాన్స్.. లాంటి దేశాల రాజ్యాంగాల నుంచి కొన్ని అంశాల్ని తీసుకున్నాం కాబట్టే ఆ విధంగా పిలుస్తారు. రాజ్యాంగం రాయడం 1949 నవంబరు 26 వ తేదీ నాటికి పూర్తయ్యింది. ఈ తేదీనే మనం రాజ్యాంగ దినోత్సవంగా జరుపు కొంటాం. మరో రెండు నెలల తర్వాత అంటే.. 1950, జనవరి 26 న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చారు.

*సేకరణ: జి.మౌనిక, ఛాత్రోపాధ్యాయిని.*




# రాష్ట్ర విద్యా అచీవ్‌మెంట్ సర్వే (SEAS 2023) పై అవగాహన

రాష్ట్ర విద్యా ఎచీవ్మెంట్ సర్వేలో ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత ప్రగతి సాధించాలి అని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ ఎస్. సురేష్ కుమార్ గారు అన్నారు. విజయవాడలో ఐకాన్ పాఠశాల లో అక్టోబర్ 16 న జరిగిన రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్ర విద్యార్థులు విద్య ఎచీవ్మెంట్ సర్వే ఫలితాలలో గత సంవత్సరాలలో వెనుకబడడానికి కారణం ఈ పరీక్షలపై సరైన అవగాహన, అభ్యాసం లేక పోవడమే అని కావున ఉపాధ్యాయులందరూ 3, 6, 9 తరగతుల విద్యార్థులచే ప్రశ్నాపత్రాల సాధన చేయించాలని, ఎస్సీఆర్టీ ద్వారా పంపిణీ చేయబడుతున్న ప్రాక్టీస్ ప్రశ్న పత్రాలను ఉపాధ్యాయులు విద్యార్థుల వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపిస్తూ వారితో సమాధానాలు చేయించి మరల ఉపాధ్యాయులు వాట్సాప్ ద్వారా సేకరించి దిద్ది బాట్లు చేయాలని, పిల్లలకు అర్థం కాని అంశాలను, వారికి గల సందేహాలను ఫోన్ ద్వారా నివృత్తి చేస్తూ దసరా సెలవులను పిల్లల ప్రాక్టీస్ కోసం సద్వినియోగం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమా లన్నింటిని ప్రతి మండలంలో ఎం.ఈ.ఓ. 2 పర్యవేక్షిస్తూ రోజువారి నివేదికలు జిల్లా కార్యాలయం ద్వారా రాష్ట్ర కార్యాలయానికి అంద జేయాలని అన్నారు. ఎస్సీఆర్టీ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కంట్రోల్ సెల్ ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా నుండి జిల్లా విద్య శాఖాధికారి తో సహా ఉప విద్యాశాఖాధికారి శ్రీ ఎ. గౌరీ శంకరరావు, జిల్లా పరీక్షల బోర్డ్ కార్యదర్శి శ్రీ కృష్ణ కుమార్, ఎ.యం.ఓ. డా. జి.లక్ష్మి, డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, యమ్. మహాలక్ష్మి, అనకాపల్లి జిల్లా నుండి జిల్లా పరీక్షల బోర్డ్ కార్యదర్శి సత్యనారాయణ, ఎ.యం.ఓ. మురళి మోహన్ పట్నాయక్, ఏ.ఎస్.ఆర్. జిల్లానుండి ఎ.యం.ఓ. తదితరులు పాల్గొన్నారు.

చిట్టి పొట్టి పిల్లలం చింత లేని పిల్లలం
జాతి లేదు మతం లేదు ధనిక పేద అసలు లేదు
మానవత్వమే మా జాతి మమతలుయే మా మతం
జాలి కరుణ ఉన్నవి కోపం భయం లేకుండా
ఆటలు పాటలు పాడేస్తాం రంగుల బొమ్మలు చేసేస్తాం
కమ్మని కోయిల పలుకులతో ముద్దు ముచ్చట లాడేస్తాం
మంచిని పెంచి మమతను పంచి ఆనందంతో గెంతులు వేస్తాం
అమ్మానాన్న చెప్పిన మాటలు తప్పకుండా మేము
ఆచరిస్తాం.

*... కుబిరెడ్డి చెల్లారావు, ఎస్జీటీ, ఎంపీపీఎస్,*
*సింహగిరి కాలనీ, గాజువాక మండలం, విశాఖపట్నం జిల్లా.*

కళ్ళు ఎందుకు ఉన్నవి ?
అన్ని చూస్తున్నవి
చెవులెందుకున్నవి ?
అన్ని వింటున్నవి
ముక్కేమిటన్నది ?
వాసన ఇష్టం అన్నది
నోరు ఏమిటన్నది ?
రుచులు ఇష్టం అన్నది
చర్మమేమిటన్నది ?
గిచ్చితే నొప్పన్నది

*....జి శ్రీదేవి, ఎస్జీటీ, MPPS, లక్ష్మీ దేవి పేట,*
*ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా.*




నవంబర్ 26 న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకునే సంప్రదాయం 2015 నుండి ఈ సంప్రదాయం కొనసాగుతుంది.

**భారత రాజ్యాంగం అమలు**

1947 ఆగస్టు 15 న భారత స్వాతంత్ర్యం తర్వాత రాజ్యాంగ రచనకి సన్నాహాలు జరిగాయి. రాజ్యాంగ నిర్మాణం కోసం చాలా కసరత్తులు జరిగాయి. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు కష్టపడి అంబేద్కర్ సారథ్యంలో కమిటీ పూర్తి స్థాయి రాజ్యాంగాన్ని రూపొందించింది. అనేక మేతో మధనాల మధ్య భారత ప్రజల శ్రేయస్సు కోసం లిఖిత రాజ్యాంగాన్ని రచించారు. 1949 నవంబర్ 26న అప్పటి అసెంబ్లీ దీన్ని ఆమోదించింది. రెండు నెలలు తర్వాత 1950 జనవరి 26న భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. ఆ రోజు నుంచి దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.

**రాజ్యాంగ దినోత్సవం**

2015లో అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నవంబరు 19 న కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అప్పటి నుంచి నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అంతకుముందు ప్రతి ఏటా ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా మాత్రమే జరుపుకునేవారు. 1979 లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎల్.ఎమ్. సింఘ్వి సూచన మేరకు ఆ రోజును జాతీయ న్యాయ దినోత్సవంగా జరుపు కోవాలని తీర్మానించారు.

**ప్రజాస్వామ్యానికి హక్కులే పునాదులు..**

భారత ప్రజలకు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సమానత్వం లభించేలా.. సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేలా రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను ప్రజలకు రక్షణ కవచాలుగా మార్చారు. జీవించే హక్కు, చట్టం అందరికీ సమానం, రక్షణ హక్కు, స్వేచ్ఛ, దోపిడీకి నిరోధించడం, మత స్వేచ్ఛ, అణగారిన వర్గాల రక్షణ, హక్కులకు భంగం కలిగితే నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానానికి ఆశ్రయించే హక్కును ప్రజలకు భారత రాజ్యాంగం కల్పించింది.

భారత ప్రజాస్వామ్యానికి ప్రాథమిక హక్కులే పునాదులు. రాజ్యాంగం అమోదించే సమయానికి దేశం 562 స్వదేశీ సంస్థానాలుగా ఉండగా, వాటిలో ఎనిమిది మినహా మిగతావి అన్ని కూడా భారత రాజ్యంలో విలీనమయ్యాయి. 1956లో తర్వాత మిగిలిన 8 రాష్ట్రాలు పునర్నిర్మాణ చట్టం ప్రకారం విలీనమయ్యాయి. రాజ్యాంగం ప్రకారం ప్రజల ద్వారా ఎన్నికైనా ప్రజా ప్రతినిధులతో కూడిన పార్లమెంటరీ వ్యవస్థ అమల్లోకి వచ్చింది.

**అన్నింటి కంటే రాజ్యాంగమే గొప్పది**

దేశం, రాష్ట్రాల నిర్వహణ కోసం, కార్యనిర్వాహక వర్గం, శాసన, న్యాయ రంగాలు ఎలా ఉండాలి అనే అంశాలను కూడా వివరించారు. కార్యనిర్వాహక, శాసనస శాఖలు మిళితమై ఉంటాయి. అధ్యక్ష పాలన కాకుండా పార్లమెంట్/ శాసనసభలకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారే కార్యనిర్వాహక శాఖనూ నిర్వహిస్తారు. ముఖ్యంగా రాజ్యాంగానికి మూల స్తంభాలుగా శాసన, కార్యనిర్వహణ, న్యాయ వ్యవస్థలు పరస్పరం ఆధారపడుతూ వ్యవస్థను నడిపిస్తాయి.

దేశ పరిపాలనకు సంబంధించి ప్రామాణిక గ్రంథం భారత రాజ్యాంగమే. ప్రభుత్వ నిర్మాణం, అధికారాలు, విధులు, ప్రభుత్వ సంస్థల విధులు, పౌర హక్కులు, విధులను రాజ్యాంగం నిర్దేశిస్తుంది.

భారత రాజ్యాంగ నిర్మాణం ఒక్క రోజులోనో, ఒక నెలలోనో జరిగినది కాదు. దీని వెనుక అపారమైన కృషి ఉంది.

1950 జనవరి 24న రాజ్యాంగ సభ చివరి సమావేశంలో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ సహా రాజ్యాంగ సభ సభ్యులందరూ భారత రాజ్యాంగంపై సంతకం చేశారు. జనవరి 26 న ఇది పూర్తిగా అమలులో కొచ్చింది. రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో భాగంగా సుమారు మూడేళ్ల కాలంలో పలు కమిటీలు ఏర్పాటయ్యాయి. అనేక సమావే శాలు, చర్చలు జరిగాయి. వీటిలో ప్రముఖమైనది రాజ్యాంగ ముసాయిదా కమిటీ (డ్రాఫ్టింగ్ కమిటీ). Dr. బీ.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన ముసాయిదా కమిటీ రాజ్యాంగం తుది ప్రతిని రూపొం దించింది.

**రాజ్యాంగం తొలి ముసాయిదాను రాసింది ఎవరు?**

రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహాదారుగా సర్ బెనెగళ్ నర్సింగరావు (1887-1953) నియమితులయ్యారు. అంతకుముందు బ్రిటిష్ పాలనలో వచ్చిన 'భారత ప్రభుత్వ చట్టం 1935' రూపకల్పనలో ఆయన కీలక పాత్

పోషించారు. 1948 ఫిబ్రవరిలో భారత రాజ్యాంగం తొలి ముసాయిదాను బీఎన్ రావు తయారుచేశారు. ఇందుకోసం ఆయన వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించారు.

కమిటీలలో, పలు ముసాయిదాల తయారీలో ప్రముఖ పాత్ర పోషించారు.

బీఎన్ రావు సేవలకు గుర్తింపుగా 1938 లో బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు 'సర్' బిరుదును ఇచ్చింది. అంతకుముందు 1934 లో కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది ఇండియన్ ఎంపైర్ (సీఐఈ) పురస్కారాన్ని అందించింది. తరువాత కాలంలో, బీఎన్‌రావు అంతర్జాతీయ న్యాయస్థానంలో జడ్జిగా (1952-53) వ్యవహరించారు. 1950 నుంచి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారతదేశ ప్రతినిధిగా ఉన్నారు.

బీఎన్‌రావు 1909 లో బ్రిటిష్ ప్రభుత్వంలో ఇండియన్ సివిల్ సర్వెంట్‌గా చేరారు. ఆయన తొలి పోస్టింగ్ బెంగాల్‌లో. తరువాత ఆయన

రాజ్యాంగం తొలి ముసాయిదాను రూపొందించే క్రమంలో అమెరికా, కెనడా, ఐర్లండ్, బ్రిటన్ వంటి దేశాలలో పర్యటించి అక్కడి న్యాయమూర్తులు, పరిశోధకులు, అధికారులతో చర్చించారు. ఆయా దేశాల రాజ్యాంగాలను నిశితంగా పరిశీలించారు.

**ముసాయిదా కమిటీ ఎందుకు ఏర్పాటైంది?**

బీఎన్‌రావు తయారుచేసిన రాజ్యాంగం ముసాయిదాను అధ్యయనం చేసి తుది ప్రతిని రూపొందించేందుకు ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి అంబేడ్కర్ అధ్యక్షత వహించారు. "రాజ్యాంగ సభలో తీసుకున్న

న్యాయవాద వృత్తి వైపు మరలారు. పలు కోర్టులలో జడ్జిగా పనిచేశారు. బ్రిటిష్ ప్రభుత్వంలో పలు

నిర్ణయాలను, వాటికి అనుబంధంగా వచ్చిన సలహాలు, సూచనలను పరిగణిస్తూ, రాజ్యాంగ సలహాదారు రూపొందించిన భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతిని నిశితంగా పరిశీలించేందుకు, రాతప్రతిని అధ్యయనం చేసిన తరువాత అవసరమైన సవరణలు పొందుపరిచి సభకు సమర్పించేందుకు" ఒక ముసాయిదా కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లుగా 1947 ఆగస్టు 29 జరిగిన రాజ్యాంగ సభ చర్చా పత్రంలో ఉంది.




ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో సంకల్పం జీవన నైపుణ్యాల అభివృద్ధి కృత్యాల నిర్వహణ కార్యక్రమం ఉత్సాహంగా జరుగుతున్నది.



స్కూల్ స్థాయి జిల్లా రిసోర్స్ పర్సనులయిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఎంపికైె శిక్షణ పొందిన సబ్జెక్టు ఉపాధ్యాయు ల పర్యవేక్షణ లో విద్యార్థులు ఆహ్లాదంగా పాలొంటున్నారు.



ఉమ్మడి జిల్లా నందలి మూడు జిల్లాలలో జిల్లాకు 15 పాఠశాలల చొప్పున 45 రాండంలో ఎంపిక చేసి అందలి విద్యార్థు లందరకు అక్టోబర్ 12 న బేస్ లైన్ టెస్ట్ నిర్వహించడమైనది.





.

# జ్ఞాన జ్యోతి శిక్షణలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం



బాలికల ప్రగతి ప్రపంచ భవిష్యత్తుకు పునాది అని జిల్లా విద్యాశిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. విశాఖపట్నం షీలా నగర్ నందలి మిలీనియం స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు జరుగుతున్న జ్ఞాన జ్యోతి డిఆర్పిల శిక్షణ కార్యక్రమంలో అక్టోబర్ 11 న ప్రపంచ బాలిక దినోత్సవాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే బాలికలకు సాధికారతపై తగిన ఆలోచనలు, వైఖరి పెరిగే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వాలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నా బాలికలపై ఆఘాయిత్యాలు తగ్గటం లేదని, వీటిని ఎదుర్కొనే విధంగా వారిని మానసికంగా బలోపేతం చేయాలని అన్నారు. దీక్ష జిల్లా కోఆర్డినేటర్ గొట్టేటి రవి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో స్త్రీ పురుష భేదాలలోని స్టీరియో టైప్ భావాలను తొలగించాలని, అందుకు అవసరమైన కృత్యాలను సాధనలను పాఠశాలల్లో ఉపాధ్యాయులు కల్పించాలని, ఇంటి వద్ద పిల్లలు తమ ప్రవర్తనలో సంకుచిత భావాలకు, లైంగిక ఆధిక్యతకు తావు లేకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరి బాలికా సాధికారత గీతాలను ఆలపించారు. నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో శిక్షణ రాష్ట్ర పరిశీలకుడు శ్రీ పైడి వెంకటరమణ, విశాఖపట్నం సమగ్ర శిక్ష ఏ.ఎం.ఓ. డాక్టర్ జి. లక్ష్మి, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





**Smt. J. Madhavi, Smt. M. Mahalakshmi & Smt P. Harini Lecturers of Bheemili DIET are participated in State level Training on LIP at Vijayawada from 26.10.2023 to 28.10.2023.**




భారత రాజ్యాంగ రచన కోసం 1947 ఆగస్టు 29 న ఏడుగురు సభ్యులతో కూడిన ముసాయిదా కమిటీ ఏర్పాటైంది.

ఈ కమిటీకి బీఆర్ అంబేద్కర్ చైర్మన్ కాగా, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, ఎన్ గోపాలస్వామి, కేఎం మున్షి, మహ్మద్ సాదుల్లా, బీఎల్ మిట్టర్, డీపీ ఖైతాన్ సభ్యులుగా వ్యవహరించారు. తరువాత, బీఎల్ మిట్టర్ ఆరోగ్యం సహకరించకపోవడంతో రాజీనామా చేశారు. ఆయనకు బదులు ఎన్ మాధవ రావు కమిటీలో సభ్యులుగా చేరారు. అలాగే, 1948లో ఖైతాన్ మరణించడంతో టీటీ కృష్ణమాచారి ఆయన స్థానాన్ని భర్తీ చేశారు. రాజ్యాంగ నిర్మాణంలో ముసాయిదా కమిటీ సభ్యులు ప్రధాన పాత్ర పోషించారు. కమిటీ దశలు, రాజ్యాంగ సభలో ముసాయిదా లపై చర్చలలో ఎంతో ప్రభావం చూపారు. తొలుత బీఎన్ రావు తయారు చేసిన ముసా యిదాకు డ్రాఫ్టింగ్ కమిటీ గణనీయమైన మార్పులు తీసుకొచ్చింది. దాని కంటే అన్ని విధాలా మెరుగ్గా, విస్తృతంగా రూపొందింది. భారత రాజ్యాంగ రచనలో ప్రముఖ పాత్ర పోషించిన ఈ ఏడుగురు సభ్యుల గురించి తెలుసుకుందాం.

**బీఆర్ అంబేద్కర్ - చైర్మన్**

భారత రాజ్యాంగ నిర్మాతగా ప్రసిద్ధికెక్కిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక న్యాయవేత్త, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, సంఘ సంస్కర్త. స్వతంత్ర భారతదేశానికి తొలి న్యాయశాఖ మంత్రి. అంబేద్కర్ 1891 లో మధ్యప్రదేశ్‌లో జన్మించారు. 1907లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఆ తరువాత ఏడాది ముంబయిలోని ఎల్ఫిన్‌స్టన్ కళాశాలలో చేరారు. ఆ కళాశాలలో చేరిన తొలి దళిత విద్యార్థి అంబేద్కరే. 1912 లో బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్నారు. తరువాత బరోడా రాజ్యంలో ప్రభుత్వం ఉద్యోగం పొందారు. 1913 లో అమెరికాలోని కొలంబియా యునివర్సిటీలో ఎంఏ పూర్తి చేశారు. 1923 లో బొంబాయి (ముంబై) లో న్యాయవాదిగా పనిచేయడం ప్రారంభించారు. 1927లో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా నామినేట్ అయ్యారు. 1930 లో రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత 1947 లో మొదటి న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు.

రాజ్యాంగ సభ చర్చల్లో ఆయన ప్రముఖ పాత్ర పోషించారు. రాజ్యాంగం ముసాయిదాలోని చేర్చవలసిన అంశాలపై ఆయన బలంగా వాదించారు. ముఖ్యంగా ఆర్టికల్ 32పై దృష్టి పెట్టారు. భారత రాజ్యాంగాంలోని ఆర్టికల్ 32 పౌర హక్కుల గురించి చెబుతుంది. దీని ప్రకారం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని పౌరులు భావిస్తే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చు.

"భారత రాజ్యంగాంలో అత్యంత ముఖ్యమైన ఆర్టికల్ ఏదని అడిగితే, 'ఆర్టికల్ 32' అని చెబుతాను. అది లేకుండా ఈ రాజ్యాంగం శూన్యం అవుతుంది. రాజ్యాంగంలో ఇంత కీలకమైన ఆర్టికల్ మరొకటి లేదు. ఇది రాజ్యాంగం ఆత్మ, హృదయం వంటిది. రాజ్యాంగ సభ కూడా దీని ప్రాముఖ్యాన్ని గుర్తించినందుకు నేను సంతోషిస్తున్నాను" అని అంబేద్కర్ 1948, డిసెంబర్ 9న జరిగిన రాజ్యాంగ సభ చర్చల్లో చెప్పారు. అంబేద్కర్ సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేశారు. వ్యవస్థలో అసమానతలను, వివక్షను అంతం చేసేందుకు కృషి చేశారు. ఎనిమిది గంటల పని గంటలు మొదలుకొని, ప్రసూతి సెలవుల వరకు కార్మికుల ప్రయోజనాలు కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ఫలితాలను నేడు మనం పొందుతున్నాం. అందరికీ సమాన హక్కులు, సమాన అవకాశాలు ఉండాలన్నదే అంబేద్కర్ సిద్ధాంతం. "రాజకీయ ప్రజాస్వామ్యం కొన సాగాలంటే, సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా ఉండాలి. సామాజిక ప్రజాస్వామ్యం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాన్ని జీవిత సూత్రాలుగా గుర్తించే జీవన విధానం" అని అంబేద్కర్ చెప్పారు. భారతీయ రిజర్వ్ బ్యాంకు స్థాపనలో అంబేద్కర్ ప్రతిపాదించిన ఆర్థిక సిద్ధాంతాలు కీలక పాత్ర పోషించాయని ఆర్థిక నిపుణులు చెబుతారు. నేటికీ ఆయన తన రచనల ద్వారా ఎంతోమందికి స్ఫూర్తినిస్తున్నారు.

**అల్లాడి కృష్ణస్వామి అయ్యర్**

డ్రాఫ్టింగ్ కమిటీలో ప్రధాన సభ్యుడు అయిన కృష్ణస్వామి అయ్యర్ ఒక న్యాయవాది. 1929 నుంచి 1944 వరకు మద్రాస్ స్టేట్‌కు అడ్వకేట్ జనరల్‌గా వ్యవహరించారు. తమిళ కుటుంబా నికి చెందిన అయ్యర్ 1883లో నెల్లూరులో పుట్టారు. ఈ ప్రాంతం అప్పట్లో మద్రాస్ స్టేట్‌లో ఉండేది. మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో చరిత్ర చదువుకున్నారు. లా చదివి న్యాయవాద వృత్తి చేపట్టారు. బ్రిటిష్ ప్రభుత్వం కృష్ణస్వామి అయ్యర్‌కు 1930లో దివాన్ బహదూర్ బిరుదును, 1932 లో 'సర్' బిరుదును అందించింది. కృష్ణ స్వామి అయ్యర్ డ్రాఫ్టింగ్ కమిటీలోనే కాక రాజ్యాంగ సభకు సంబంధించిన ఇతర కమిటీ ల్లో కూడా సభ్యుడిగా ఉన్నారు. వివిధ దేశాల రాజ్యాంగల గురించి, భారతదేశ న్యాయ వ్యవస్థ గురించి కృష్ణస్వామి అయ్యర్‌కు

అపారమైన జ్ఞానం ఉందని అంబేడ్కర్ స్వయంగా అంగీకరించారు. "నా కన్నా మెరుగైన, సమర్థవంతులైన వ్యక్తులు నా స్నేహితుడైన కృష్ణస్వామి అయ్యర్ లాంటి వాళ్లు డ్రాఫ్టింగ్ కమిటీలో ఉన్నారు" అని అంబేడ్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ముగింపు ప్రసంగంలో ప్రస్తావించారు. రాజ్యాంగంలో ఉండాల్సిన పౌర హక్కులు, ప్రాథమిక హక్కుల గురించి బలంగా వాదించారు కృష్ణస్వామి అయ్యర్. "పౌరసత్వానికి హక్కులు, బాధ్యతలు కూడా ఉంటాయని" ఆర్టికల్ 5 మీద జరిగిన చర్చ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. లౌకికరాజ్య స్థాపన గురించి మాట్లాడుతూ, "మన విధానాలు, నిబద్ధత విషయంలో జాతి, మత లేదా ఇతర ప్రాతిపదికన వ్యక్తుల మధ్య లేదా వర్గాల మధ్య బేధాలు చూపకూడదు" అని స్పష్టపరిచారు. అయితే, వ్యక్తిగత స్వేచ్ఛ, హక్కుల కన్నా దేశ రక్షణకు పెద్దపీట వేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. "దేశంలో శాంతి, సుస్థిరత ఉంటేనే భావప్రకటనా స్వేచ్ఛ, ప్రభుత్వం ఏర్పరుచుకునే హక్కు, ఇతర హక్కుల వంటివి వర్ధిల్లుతాయి. దేశానికి భద్రత లేకపోతే ఈ హక్కులు అమలుకావు" అని ఆయన అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది, రాజ్యాంగ సభ ముగిసిన తరువాత అయ్యర్ మళ్లీ న్యాయవాద వృత్తిని కొనసాగించారు. 1953లో కన్నుమూశారు.

**ఎన్ గోపాలస్వామి అయ్యంగార్**

నరసింహా గోపాలస్వామి అయ్యంగార్.. రాజ్యాంగంలో ఆర్టికల్ 370 రాసింది ఈయనే. జమ్మూ-కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రూపకల్పన చేయ డానికి అంబేడ్కర్ నిరాకరించడంతో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఈ బాధ్యతను గోపాలస్వామి అయ్యంగార్‌కు అప్పగించారు. మద్రాసు ప్రెసిడెన్సీలోని తంజావూరు జిల్లాలో 1882లో గోపాలస్వామి అయ్యంగార్ జన్మించారు. ప్రెసిడెన్సీ కాలేజీ, మద్రాస్ లా కాలేజీల్లో చదువుకున్నారు. అయ్యంగార్ బ్రిటిష్ ప్రభుత్వంలో ఇండియన్ సివిల్ సర్వీస్ ఆఫీసర్‌గా పనిచేశారు. దివాన్ బహదూర్, సర్ బిరుదులు అందుకున్నారు. 1905 లో ఆయన మద్రాస్ సివిల్ సర్వీస్‌కు ఎంపికయ్యారు. 1919 వరకు డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. 1920 లో జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ అయ్యారు. 1930 నుంచి మూడేళ్ల పాటు అనంతపూర్ జిల్లా కలక్టర్‌గా వ్యవహరించారు. 1937 లో కశ్మీర్ ప్రధానమంత్రిగా నియమితు లయ్యారు. 1943 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. స్వతంత్రం వచ్చిన తరువాత రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. పోర్టుఫోలియో లేని మంత్రిగా ఒక ఏడాదిపాటు ఉన్నారు. అప్పుడు భారత్ తరపున కశ్మీర్ వ్యవహారాలను చూసుకునేవారు. తరువాత రాజ్యాంగ ముసాయిదా కమిటీలో సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇది ముగిసిన తరువాత 1948 నుంచి 1952 వరకు రైల్వే, రవాణా శాఖ మంత్రిగా నెహ్రూ క్యాబినెట్‌లో పనిచేశారు. భారతీయ రైల్వేను ఆరు జోన్లుగా విభజించాలన్నది ఆయన ఆలోచనే. 1952-53 లో రక్షణ మంత్రిగా పనిచేశారు. రాజ్యాంగం డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యుడిగా ఆర్టికల్ 370 ను రూపొందించి నప్పుడు, దాన్ని రాజ్యాంగ సభలో బలపరిచే బాధ్యతను కూడా గోపాలస్వామికే అప్పగించారు నెహ్రూ. తదనంతర కాలంలో కశ్మీర్ వివాదంలో ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధి బృందానికి గోపాలస్వామి ప్రాతినిధ్యం వహించారు. 1949 లో గోపాలస్వామి అయ్యంగార్ రాసిన 'రికగ్నైజేషన్ ఆఫ్ ది గవర్నమెంట్ మిషనరీ అనే రిపోర్ట్' రక్షణ కమిటీ, ఆర్థిక కమిటీ, పార్లమెంటరీ, న్యాయ వ్యవహారాల కమిటీ, కేంద్ర ప్రభుత్వ తాత్కాలిక అడ్మినిస్ట్రేటివ్ ఆర్గనైజేషన్ కమిటీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. 1953 లో గోపాలస్వామి అయ్యంగార్ మృతిచెందారు.

**కేఎం మున్షీ**

కన్నయ్యలాల్ మాణిక్‌లాల్ మున్షీ న్యాయవాది, రచయిత, జాతీయోద్యమ నాయకుడు. ఘనశ్యామ్ వ్యాస్ అనే కలం పేరుతో పలు రచనలు చేశారు. 'భారతీయ విద్యా భవన్' స్థాపించింది ఈయనే. 1938లో గాంధీ సహాయంతో దీన్ని ప్రారంభించారు. మున్షీ 1887లో గుజరాత్‌లో జన్మించారు. బరోడా కాలేజీలో చదువుకున్నారు. 1907లో ముంబై వెళ్లి లా పూర్తిచేశారు. న్యాయవాద వృత్తిలో ఉంటూ పలు చారిత్రక నవలలు రచించారు. 1916 లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లో చేరారు. స్వతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాలు పంచుకున్నారు. స్వతంత్రానంతరం, రాజ్యాంగం ముసాయిదా కమిటీ లోనే కాక, రాజ్యాంగ సభకు చెందిన పలు కమిటీల్లో సభ్యుడు కూడా. రాజ్యాంగ రచనలో భాగంగా ప్రాథమిక హక్కులు, పౌరసత్వం, మైనారిటీ హక్కుల చర్చల్లో కీలక పాత్ర పోషించారు. అనంతరం, 1953 వరకు వ్యవసాయ, ఆహార మంత్రిగా సేవలు అందించారు. వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడే, దేశంలో అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు 'వన్ మహోత్సవ్' కార్యక్రమాన్ని రూపొందించారు. నేటికీ ఈ కార్యకరమం కొనసాగుతోంది. 1971 లో తన 83 ఏట కన్నుమూశారు.

**మహ్మద్ సాదుల్లా**

సయ్యద్ మహ్మద్ సాదుల్లా న్యాయవాది, అస్సాం ముస్లిం లీగ్ నాయకుడు. 1885 లో అస్సాంలోని గౌహతిలో జనించారు. గౌహతి లోని కాటన్ కాలేజీ, కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చదువుకున్నారు. 1910లో న్యాయవాద వృత్తి చేపట్టారు. 1928లో బ్రిటిష్ ప్రభుత్వం నుంచి సర్ బిరుదు అందుకున్నారు. 1936 లో బ్రిటిష్ ఇండియాలో కాంగ్రెసేతర పార్టీలతో కూటమి ఏర్పాటు చేసి అస్సాంకు తొలి ముఖ్య మంత్రి అయ్యారు. అయితే, 1938లో అవి శ్వాస తీర్మానంలో ఓడిపోవడంతో ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈశాన్య రాష్ట్రాల నుంచి డ్రాఫ్టింగ్ కమిటీకి ఎన్నికైన ఒకే ఒక్క సభ్యుడు సాదుల్లా. రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్న ఒకే ఒక్క ముస్లిం లీగ్ సభ్యుడు కూడా. అస్సాం ఆర్థిక స్థిరత్వం, మైనారిటీ హక్కులను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. 1955 లో స్వస్థలం గౌహతిలో చనిపోయారు. కీలకమైన పన్ను సంస్కరణలను ప్రవేశపెట్టారు. 1955-1957 మధ్య కేంద్ర ప్రభుత్వంలో ఇనుము, ఉక్కు మంత్రిగా వ్యవహరించారు. 1956 లో నేషనల్ కౌన్సిల్ ఫర్ అప్లైడ్ ఎకనామిక్ రిసెర్చ్ (NCAER) న

ఢిల్లీలో స్థాపించారు. ఇదే దేశంలో తొలి స్వతంత్ర ఎకనామిక్ పాలసీ ఇన్స్టిట్యూట్.
ఐడీబీఐ, యూటీఐ వంటి ఆర్థిక సంస్థల ఏర్పాటులో కృష్ణమాచారి కీలక పాత్ర పోషించారు.

**రాజ్యాంగాన్ని చేత్తో కాగితాలపై రాసింది ఎవరు?**

భారత రాజ్యాంగాన్ని చేత్తో రాసిన వ్యక్తి ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా (1901-1966). ఆయన ప్రఖ్యాతి గాంచిన కాలిగ్రాఫర్.
ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో చదువు కున్న రైజాదా ఇంగ్లిష్, పెర్షియన్ భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. రాజ్యాంగం కాపీ రాయమని నెహ్రూ రైజాదాను ఆహ్వానించారు.
అది రాయడానికి మీకేం కావాలని నెహ్రూ అడిగితే, "నాకేమీ వద్దు కానీ, రాజ్యాంగంలోని ప్రతి పేజీ మీద నా పేరు రాసుకుంటానని, చివర పేజీలో నా పేరుతో పాటు మా తాత పేరు కూడా రాస్తానని" చెప్పారు. నెహ్రూ అందుకు అంగీకరించారు. రైజాదా రాజ్యాంగాన్ని ఇంగ్లీష్‌లో ఇటాలిక్ స్టైల్‌లో రాశారు. అవతారిక, 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్ సహా 251 పేజీల రాజ్యాంగాన్ని రాయడానికి రైజాదాకు ఆరు నెలలు పట్టింది.

**రాజ్యంగ పఠనం, ఆమోదం**

డ్రాఫ్టింగ్ కమిటీ ఏర్పడిన తరువాత, 1947 అక్టోబర్ చివరి నుంచి కమిటీ బీన్ రావు తయారుచేసిన ముసాయిదాను పరిశీలించడం ప్రారంభించింది. పలు మార్పులు, చేర్పులతో రాజ్యాంగం ముసాయిదాను 1948 ఫిబ్రవరి 21 న రాజ్యాంగ సభ అధ్యక్షుడు ఆర్ రాజేంద్రప్రసాద్‌కు సమర్పించింది. ఈ ముసాయిదాలో 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 18 విభాగాలు ఉన్నాయి. ముసాయిదా కమిటీ రూపొందించిన తొలి డ్రాఫ్ట్‌ను పబ్లిక్‌లో ఉంచారు. దీనిపై అనేక వ్యాఖ్యలు, సూచనలు, సలహాలు, విమర్శలు వచ్చాయి. వీటన్నిటినీ ముసాయిదా కమిటీ నిశితంగా పరిశీలించింది. ఫలితంగా రాజ్యాంగం ముసాయిదాలో మరిన్ని సవరణలు జరిగాయి. 1948 నవంబర్ 4న అంబేడ్కర్ రాజ్యాంగం తుది ముసాయిదాను అధికారికం గా రాజ్యాంగ సభలో ప్రవేశపెట్టారు. సభ సభ్యులందరికీ దీని కాపీని అందించారు. అంబేడ్కర్ ముసాయిదా గురించి స్థూలంగా ప్రసంగించారు. ఇందులో ఎదురైన వివాదా లను పేర్కొన్నారు. దీన్నే రాజ్యాంగం ప్రథమ పఠనం అంటారు. అనంతరం, రాజ్యాంగ సభ సభ్యులు అందించిన సలహాలు, సూచనలతో రాజ్యాంగాన్ని మరోసారి సవరించారు. 1948 నవంబర్ 15న ద్వితీయపఠనం ప్రారంభమైంది. రాజ్యాంగం ముసాయిదాలోని ప్రతి ఆర్టికల్‌ను రాజ్యాంగ సభ కూలంకషంగా చర్చించింది. ఈ ప్రక్రియ 1949 అక్టోబర్ 17 వరకు కొనసాగింది. డ్రాఫ్టింగ్ కమిటీ రాజ్యాంగం ముసాయిదా ను మళ్లీ రివైజ్ చేసింది. చివరిగా, 1949 నవంబర్ 14 న తిరిగి రాజ్యాంగ సభలో ముసాయిదాను ప్రవేశపెట్టారు. దీన్ని తృతీయ పఠనం అంటారు. ఈ ముసాయిదాను సభలో ప్రవేశపెట్టినప్పుడు అంబేడ్కర్ ప్రసంగిస్తూ, "అసెంబ్లీ ద్వారా నిర్ణయించిన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించాలి" అని ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను రాజ్యాంగ సభ సభ్యులు అంగీకరించారు. ఎట్టకేలకు, 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందింది. రాజ్యాంగ సభ సభ్యులు అందరూ దీనిపై సంతకం చేశారు. రాజ్యాంగ సభలో ఎక్కువ చర్చలు డ్రాఫ్టింగ్ కమిటీ రూపొందించిన రాజ్యాంగం ముసాయిదాల పైనే జరిగాయి. రాజ్యంగ సభ నిర్వహించిన 166 సమావేశాల్లో 114 రాజ్యంగం ముసాయిదాలపై జరిగినవే. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం పూర్తిగా అమలులో కొచ్చింది. ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగం తుది ప్రతిలో మొత్తం 395 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్, 22 భాగాలు ఉన్నాయి. ఇప్పుడు 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు ఉన్నాయి.

---

సినీ ,ప్రచార మాధ్యమాలమత్తులో చెడు ప్రభావాలకు బానిసలుగా మారుతున్న.., ఓ నేటి యువత
చరవాణి కబంధ హస్తాలలో చిక్కుకొని ఫ్రీ ఫై, పబ్జి, లూడో రమ్మీ వంటి ప్రమాదకరమైన ఆటలలో మానసికముగా చినిగిపోతున్న ....ఓ నేటి యువత

మంచి -చెడు భయము- భక్తి మర్యాద -మన్నన అణుకువ ఓపిక,
గురువు- దైవము విద్యా-బుద్ధి ఓర్పు- నేర్పు
పెద్ద- చిన్న చదువు- క్రమశిక్షణ లేని.... ఓ నేటి యువత

మేలుకో,! మేలుకో,! మేలుకో!
భరతమాత ముద్దుబిడ్డగా నవ సమాజ నిర్మాతలుగా నవశక్తిని నింపుకునే కొత్త యువశక్తిగా మేలుకో
నవ సమాజాన్ని నడిపించే భావ భావిత రథసారుదులుగా
కమ్ముకున్న కారు చీకటి తెరలను చీల్చి నవ జ్యోతిలుగా మేలుకో
శిలా శిల్పిః శిల్పం నువ్వే అయ్యేలా నిన్ను నువ్వు చక్కదిద్దుకోవడానికి మేలుకో
భావ భారత జాతికి ఆశా కిరణములా వివేకానందుని మాటలలో నమ్మకములా మేలుకో
అంబేద్కర్ ఆశించే ఆశయాలుగా గాంధీజీ కోరుకున్న గొప్ప జాతిగా మేలుకో
కలాంజీ కలలు కన్న కలలు కన్న మిస్సైలుగా గురువులను మించిన శిష్యులుగా మేలుకో
తల్లి దండ్రులు జీవితాలను వెలిగించే ఆశా కిరణాలుగా
భావి భారత పౌరులుగా మేలుకో.. యువత. మేలుకో... జైహింద్.

*---- కవిరత్న డాక్టర్ J. అమృత రావు, ZPHS, ఏ కోడూరు, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా*

# మన చిన సూరి పద్యాలు

శ్రీ చిన సూర్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు.



1120ఆ.

అన్నిక్రియలునందు నతి సమర్థుడువైన
కొన్ని చేయలేవు కువలయమున
కాగితమును చించ కత్తెరే కావలె
చేయలేదు కత్తి చిన్న సూరి

1121ఆ.

అంతమంది యున్న నదియు సత్సభ కాదు
మలిన చిత్తులైన మనుజలుండ
అయిదు మంది యున్న నాత్మీయ గోష్ఠియే
చిత్తశుద్ధి జనులు చిన్న సూరి

1122ఆ.

అతిథి రాక కొరకు నారాట పడినాడు
ఆదరించ నాటి యాది జనుడు
ఆధునికుడు త్రోసి యాత్మ బంధువునైన
చీదరించె నేడు చిన్న సూరి

1123ఆ.

అప్పు చేసి యున్న నాడంబరమునకు
తప్పు చేసి యున్న ధనము కొరకు
ముప్పు వచ్చి యింట ముంగిట నిలబడి
చెప్పు తీసి కొట్టు చిన్న సూరి

1124ఆ.

త్వరిత గతిని చేరు తప్పుడు సంపద
అంటి యుండ జాలదట్టి ధనము
సత్వరమ్ము రాదు సక్రమ సంపద
చెదరదదియు వచ్చి చిన్న సూరి

1125ఆ.

ఆడతోడు లేక నతనికి బ్రతుకేది?
పురుషుడెంత భువిని పూజ్యుడైన
పురుషుడండ లేక పూర్ణ జీవనమేది?
సిరికి చెల్లెలైన చిన్న సూరి

1126ఆ.

ముక్తి రాదు కనులు మూసుకు కూర్చున్న
నిర్మలము మనసున నిండకుండ
శక్తి రాదు తినుచు శయనించి పడియున్న
చెమట పట్టకుండ చిన్న సూరి

1127ఆ.

అమిత శక్తి యున్న నాసక్తి లేకున్న
కార్య ఫలితమేది కలుగబోదు
సర్వబలగమున్న సంకల్పముండక
చేరరాదు ఫలము చిన్న సూరి

1128ఆ.

ఘన కుబేరుడైన జనుడు మిత్రుండైన
చేయి చాచబోకు చెంత చేరి
చిరు కుచేలుడైన చెలికాడు వలదన్న
చేయు సాయమొకటి చిన్న సూరి

1129ఆ.

సిరులు మూట తెచ్చి శిరస్సుపై పోసిన
అతికి యుండిపోదు బ్రతుకు భువిని
మణులు రాశి తోడ మనుజని కప్పిన
చితియు తప్పిపోదు చిన్న సూరి

1130ఆ.

మింట నల్లుకున్న మేఘములను గని
చెంత నున్న నీరు చిమ్మరాదు
భవితనందునేదొ భాగ్యము కలదని
ఉన్నవి విడరాదు చిన్న సూరి

1131ఆ.

ఎగిరి వచ్చి నిల్చి యింటిలో నడుగిడి
చేతినందు పడదు సిరులు పంట
కార్య దీక్ష బూని కర్తవ్య మొనరించు
చెమట ఫలితమదియు చిన్న సూరి

1132ఆ.

చల్లగాలి తాక చర్మమునకు హాయి
మధుర గీతి సోక మదికి హాయి
సజ్జనాళి తాక సంఘమునకు హాయి
చెలిమియె ఘన హాయి చిన్న సూరి

1133ఆ.

మురికి నీటి యందు మునిగి నట్టి విధము
దుష్ట మూక యందు దూరి యుండ
పూల వనమునందు తేలియాడు సమము
శిష్ట సదసునుండు చిన్న సూరి

1134ఆ.

నవ్వు చేటు భువిని నాలుగు విధముల
విషపు మనసు నవ్వు వెకిలి నవ్వు
నవ్వు మేటి యిలను నలుబది విధముల
చిత్తశుద్ధి నవ్వు చిన్న సూరి

1135ఆ.

రసము వృద్ధి కాక రమ్య ఫలము కాదు
మెరిసి పోవు నంత మేటి కాదు
మనసు వృద్ధి కాక మనుజుడు ఋషికాదు
శిరసు పండినంత చిన్న సూరి

1136ఆ.

బాల్యమున మనుజని బాగు చేయగలేక
యౌవనమున మంచి యగుట కల్ల
వంచ కున్న మొక్క వంగునా తదుపరి
చెట్టు రూపమొంది చిన్న సూరి

1137ఆ.

పుట్టుకందు లేదు పుడమిలో ఘనమేది
చచ్చుటందు మేటి చరిత లేదు
బ్రతుకుటందు గలదు బహు గొప్పతనమంత
చేతనైన నాడు చిన్న సూరి

1138ఆ.

కనుల దృష్టి చెడిన కనలేవు గృహములో
కళ్ళజోడు దాల్చి కానవచ్చు
మనసు దృష్టి చెడిన మనలేవు వసుధలో
ఎన్ని దాల్చి యున్న చిన్న సూరి

1139ఆ.

వసుధకేది? సొగసు వర్షము కురియక
శిలకు రూపమేది ?చెక్కకుండ
నిత్యజీవమునకు నిండుదనమ్మేది?
చెమట చిందకుండ చిన్న సూరి

1140ఆ.

కొన్ని నాళ్ళు బ్రతుకు నన్నియు కష్టాలె
కొన్ని నాళ్ళు సుఖము లన్ని వచ్చు
కొన్ని నాళ్ళు భువికి యన్ని భగభగలె
కొన్ని నాళ్ళు చలువ చిన్న సూరి




వరల్డ్ స్పేస్ వీక్ 2023 లో భాగంగా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఇస్రో విశాఖపట్నం జిల్లాలో దాకమర్రి నందలి రఘు ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన ప్రదర్శన మరియు కార్యశాలను డైట్ అధ్యాపకులు శ్రీమతి జె. మాధవి, గొట్టేటి రవి సందర్శించారు. అక్టోబర్ 7 న నిర్వాహకులు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు నిర్వహించిన డ్రాయింగ్ పోటీలను పోస్టర్ మేకింగ్ పోటీలను అధ్యాపకులు పర్యవేక్షించారు. విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వందల సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ నుండి విద్యాశాఖ అధికారి తరపున విశాఖపట్నం ఉప విద్యా శాఖ అధికారి శ్రీ ఏ. గౌరీ శంకర్రావు ఆప్కాస్ట్ కో-ఆర్డినేటర్ శ్రీ రాజారావు జిల్లా సైన్స్ అధికారులు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.




దీపావళి పండుగ తొలి నాళ్ళలో పూజ పునస్కారాలు చేసుకోవడం, దీపాలు వెలిగించుకోవడం, బంధుమిత్రులందరూ కలసి పిండివంటలు ఆరగించడం వరకు మాత్రమే పరిమితమై ఉండేది. క్రీస్తుశకం ఏడో శతాబ్దినాటి రాజైన హర్షవర్ధనుడు తన సంస్కృత నాటకం 'నాగానందం'లో (దీపావళి) వేడుకలను దీప ప్రతిపదోత్సవంగా ఉండేవని వర్ణించాడు. విదేశీ యాత్రికుల రచనల్లో పర్షియన్ యాత్రికుడు ఆల్బెరూని పదకొండో శతాబ్దంలో, ఇటాలియన్ యాత్రికుడు నికోలో డి కాంటి పదిహేనో శతాబ్ది పోర్చుగీసు యాత్రికుడైన డొమింగో పాస్ పదహారో శతాబ్దంలో దీపావళి వేడుకలను వర్ణించారు. ఆ వర్ణనలలో దీపాలంకరణలు, విందు వినోదాలు, నృత్య గానాది సాంస్కృతికకార్యక్రమాల వర్ణనే తప్ప బాణాసంచా వర్ణనే కనిపించదు. క్రీస్తుశకం 14 శతాబ్దం వరకూ ఏ రచనలలోను బాణాసంచా ప్రస్తావన కనిపించదు.

*బాణా సంచా తయారీ విధానము....*

సూరేకారంగా జనసామాన్యం పిలిచే పొటాషియం నైట్రేట్ ను కనుగొన్న తర్వాత దీపావళి జరుపుకొనే తీరు మారింది. క్రీస్తుశకం 960-1279 కాలం లోని సాంగ్ వంశీయుల హయాంలో చైనీయులు

సూరేకారం, గంధకం పొడి, బొగ్గు పొడి కలిపి గన్ పౌడర్ ను తయారు చేసారు. మంట అంటుకోగానే భారీ శబ్దంతో పేలే గన్ పౌడర్ ఆవిష్కరణతో చరిత్ర గతిలో మార్పులు శరవేగాన్ని పుంజుకున్నాయి. క్రీస్తుశకం 14 వ శతాబ్ది నాటికి భారత భూ భాగంలో గన్ పౌడర్ను యుద్ధాలలో వాడడం మొదలైంది. ఫిరంగుల్లో మందుగుండును దట్టించి పేల్చి శత్రువు లను తరిమి కొట్టడం, దుర్భేధ్యమైన కోటలను ఫిరంగి గుళ్ళ దాడితో పడగొట్టడం మొదలైంది. వివిధ ప్రయోగాల ద్వారా రకరకాల బాణాసంచా తయారీ ప్రారంభమైంది, సురేకారం, గంధకం, బొగ్గుపొడి రకరకాల పాళ్ళలో కలిపి తక్కువ పేలుడు కలిగించేవి, రంగులు విరజిమ్మేవి ప్రారంభమైనవి.ఇవన్నీ చైనాలో దాదాపు క్రీస్తు శకం 12 వ శతాబ్ది నాటికే ప్రారంభ మైనా, భారత దేశంలో మాత్రం 14 వ శతాబ్ది నుండే ప్రారంభమైనట్లు చారిత్రిక ఆధారాలను బట్టి తెలు స్తుంది. క్రీస్తు శకం 1443 లో రాయల ఆస్థానాన్ని సందర్శించిన పర్షియన్ రాయబారి అబ్దుల్ రజాక్ విజయ నగర సామ్రాజ్యంలో జరిగిన దీపావళి వేడుకలను వర్ణించాడు. అవి మిరిమిట్లు గొలిపే కాతులతో ఉన్నట్లు వ్రాసాడు. దాదాపు అదే కాలం వాడైన ఇటాలియన్ యాత్రికుడు లుడోవికోడివార్తెమా కూడా దీపావళి వేడుకల్లో బాణాసంచా ఉపయోగించి నట్లు వ్రాసాడు. విజయ నగర సామ్రాజ్యంలో చాలా మంది బాణా సంచానిపుణులు ఉన్నట్లువ్రాసాడు.వారి నైపుణ్యమును వర్ణించాడు.

**బాణా సంచి కాల్చటము వలన కలిగే అనర్ధాలు: వాయు కాలుష్య ప్రమాదం:** బాణాసంచా కాల్పుల్లో వెలువడే పొగలో సీసం, రాగి, మెగ్నీషియం, జింక్, మాంగనీసు, సోడియం, పోటాషియం, బేరియం, అల్యుమినియం, కాడ్మియం, ఫాస్ఫరస్, వంటి పదార్థాలు ఉంటాయి.ఇవి జ్వరం, వణుకు, కండరాల బలహీనత, నీరసమ్, దురదలు, ఎముకలు పెలుసు బారడం, దీర్ఘకాలం లో గుండె ,మెదడు, లివర్, కిడ్నీలకు హాని, పక్ష్యఃఅవాతం వంటి ఆరోగ్య సమ స్యలకు దారి తీస్తాయి.బాణాసంచా పొగ వలన ఎక్కువగా పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడతారు. భారత్ లో ఆయు కాలుష్యం ఏకంగా 50 శాతం దీపావళి తర్వాత పెరుగుతున్నట్లు శాస్త్ర వేత్తల అంచనా.

***శబ్ద కాలుష్యం:*** భారీ శబ్దాలు చేసే బాణాసమ్చా పేలుళ్ళ వలన గుండె దడ, నిద్ర లేమి, మానసిక ఆందోళన వంటి సమస్యలు తలెత్తుతాయి. పెంపుడు జంతువులు ఆందోళన చెంది అస్తిమితంగా ఉంటాయి. వీధుల్లో సంచరించే పశు పక్ష్యాదులదీ అదే పరిస్థితి. పక్షులలో శబ్దాలకు మరణించే పరిస్థితి కూడా ఉంది.

***నీటి కాలుష్య ప్రమాదం:*** బాణా సంచా తయారీలో విపరీతంగా ఉపయోగించే పెర్క్లోరేట్ రసాయనాలు నీళ్ళలో కరిగి, నదులను,సరస్సు లను కాలుష్య కాసారాలుగా మారుస్తాయి. తాగునీరు, సాగునీరు రెండూ కలుషితమవుతున్నాయి.. వానా కాలం ముగింపులో వచ్చే దీపావళిలో బాణాసంచా కాల్చడం వలన క్రిమి కీటకాలు నశిస్తాయని శతా బ్దాలుగా విశ్వసించేవారు. ఐతే వాయు కాలుష్యం గురించి ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతూ ఉంది. కొన్ని వేల సంవత్సరాలుగా జరుపు కుంటున్న దీపావళి పండుగతో భారతదేశం ఒక్కసారిగా గొప్ప పండుగల సీజన్‌గా మారింది.

ఇది గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. దీపావళి విభిన్న భావజాలాలు మరియు ఆచారాలకు తార్కణముగా నిలుస్తున్నది. ఐక్యత మరియు అనురాగము, ప్రేమ, కలగలిపిన పండగ. అంధకారం తొలగించి జీవన మార్గమును చూపించే పర్వదినం అనే భావన కొనసాగుతుంది. ఈ దీపావళి మనందరిలో మంచిని బయటకు తీసుకురావాలని మరియు దీపావళి స్ఫూర్తిని సజీవంగా ఉంచడానికి మన చుట్టూ ఆశ, వెలుగు మరియు సానుకూలత అను క్షణం వ్యాపించాలని, జ్ఞానంధకారం నుంచ్చి విజ్ఞాన వెలుగుణకు మనలను నడపమనికోరుతూ, శబ్ద రహిత, కాలుష్య రహిత, వాయు రహిత, హరిత దీపావళి జరుపుకుందాము. పాఠకులు అందరకు ముందుగా దీపావళి పర్వదిన శుభాకాంక్షలు.

సేకరణ: ***డి.నలమహారాజు, స్కూల్ అసిస్టెంట్***

***(IEDSS),*** **ZPHS, VEERANARAYANAM, V. MADUGULA.**
Anakapalli District

.

## జ్ఞాన జ్యోతి డి.ఆర్.పి.ల శిక్షణలో వారి కలాల నుండి జాలువారిన కొన్ని బాల గేయాలు

హాయ్ చిట్టి
హాయ్ చిన్ని
హాయ్ బుజ్జి
హాయ్ కన్నా
అందరం కలిసి మెలిసి
చక చక పోదాం బడికి
అంగన్వాడికి

.....కె.ఎల్.ఆర్.కే. కుమారి,
ఏ సి డి పి ఓ, విశాఖపట్నం.

అమ్మ ఇంటి లోపల
నాన్న పొలం లోపల
చెల్లి అమ్మ ఒడిలో
అన్నయ్య ఊరి బడిలో
నేను అంగన్వాడి బడిలో
ఆటలే ఆటలు పాటలే పాటలు

నీ పేరు ఏమిటి?
నా పేరు ధరణి
మా అమ్మ పేరు హరణి
మా నాన్న పేరు భరణి
అన్న పేరు సర్వాణి
మా ఊరి పేరు రాగిణి

........ ఎం. ఉమామహేశ్వరి, ఎస్జీటీ,
ఎం.పీ.పీ.ఎస్, తగరంపూడి అనకాపల్లి.

### అల్లంత దూరాన

అల్లంత దూరాన చెట్టు ఒకటి ఉండెను
చెట్టు మీద పిల్లలతో కాకి ఒకటుండెను !!అల్లంత!!
1. గాలి వాన రాగా కాకి గూడు పడిపోయెను
పుల్లలతో కొత్త గూడు కాకి కట్టబోయెను !!అల్లంత!!
2. చిన్నచిన్న పుల్లలతో గూడు తయారయ్యను
కొత్త గూటిలోన కాకి హాయిగా తానుండెను !!అల్లంతా!!

.... మంగళగిరి కేశవరావు, ఎస్జీటీ, ఎంపీపీఎస్,
పొగ చెట్ల పాలెం, గొలుగొండ మండలం, అనకాపల్లి జిల్లా

### బుజ్జి కుక్క

బుజ్జి కుక్క బుజ్జి కుక్క బౌ మన్నది
ఇంటిలోన చిన్ని పాప కెవ్వుమన్నది
అన్న వచ్చి బోలెడన్ని బొమ్మలిచ్చెను
చంటి పాప ఏడుపేమో తగ్గకుండెను
తాత వచ్చి తిండికిచ్చి బుజ్జగించెను
ఐనా పాప ఏడుపేమో ఆగకుండెను
తల్లి వచ్చి ముద్దులివ్వ ఊరకుండెను

...P. ఉమా మహేశ్వరరావు, ఎస్జీటీ, ఎంపీపీఎస్,
గొందుపాలెం, కే. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా

చిట్టి పొట్టి పిల్లలం చింత లేని పిల్లలం
జాతి లేదు మతం లేదు ధనిక పేద అసలు లేదు
మానవత్వమే మా జాతి మమతలుయే మా మతం
జాలి కరుణ ఉన్నవి కోపం భయం లేకుండా
ఆటలు పాటలు పాడేస్తాం రంగుల బొమ్మలు చేసేస్తాం
కమ్మని కోయిల పలుకులతో ముద్దు ముచ్చట లాడేస్తాం
మంచిని పెంచి మమతను పంచి ఆనందంతో గెంతులు వేస్తాం
అమ్మానాన్న చెప్పిన మాటలు తప్పకుండా మేము
ఆచరిస్తాం.

... కుబిరెడ్డి చెల్లారావు, ఎస్జీటీ, ఎంపీపీఎస్,
సింహగిరి కాలనీ, గాజువాక మండలం, విశాఖపట్నం జిల్లా.

కళ్ళు ఎందుకు ఉన్నవి ?
అన్ని చూస్తున్నవి
చెవులెందుకున్నవి ?
అన్ని వింటున్నవి
ముక్కేమిటన్నది ?
వాసన ఇష్టం అన్నది
నోరు ఏమిటన్నది ?
రుచులు ఇష్టం అన్నది
చర్మమేమిటన్నది ?
గిచ్చితే నొప్పన్నది

....జి శ్రీదేవి, ఎస్జిటి, MPPS, లక్ష్మీ దేవి పేట,
ఆనందపురం మండలం, విశాఖపట్నం జిల్లా.





ఖాదీ భారత దేశ సంస్కృతిలో భాగమని భారతీయుల ఆచారాలకు ఖాదీకి విడదీయరాన్ని బంధం ఉందని డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. అక్టోబర్ 26 న రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఖాదీ మహోత్సవాలను ఆయన డైట్లో ప్రారంభించారు.




ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి తరం ఖాదీ నకు దూరమవుతున్నారని, యువతరానికి ఖాధీ పై మమకారం పెంచే విధంగా ప్రేరేపించాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ గాంధీ గారు స్వదేశీ పరిశ్రమలు, గ్రామీణ యువత ను ప్రోత్సాహించడానికి ఖాదీ ఉద్యమాన్ని నిర్వహించారని, ఖాదీ ఉద్యమం 1918 లో ప్రారంభమైందని, 1857లో మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం తర్వాత, సుదీర్ఘమైన మరియు శ్రమతో కూడిన పరిణామ ప్రక్రియ ఫలితంగా ఖాదీ "నిశ్శబ్ద ఆర్థిక విప్లవం"గా ఆవిర్భవించే ముందు మిల్లు లేదా సాంప్రదాయ పద్ధతుల ద్వారా దేశీయ వస్త్ర ఉత్పత్తి అత్యల్ప స్థాయికి తగ్గిపోయింది. ఈ తరుణంలో ఖాది ఉద్యమం స్వదేశీ గ్రామీణ పరిశ్రమకు ఊతం ఇచ్చిందని, దాని జ్ఞాపకార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలో నేటి నుంచి వ్యాస రచన వ్యకృత్వ పాటీలు పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్నారని ఆన్లైన్లో 'మైజిఓవి డాట్ ఇన్' నందు నిర్వహించబడుచున్న క్విజ్ పోటీలలో అక్టోబర్ 31 వరకు పాల్గొనవచ్చని, ఇందులో పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రంతో పాటు విజేతలకు నగదు బహుమతి కూడా ఉందని ఆయన అన్నారు.

విద్యార్థులందరూ పండగలు ఉత్సవాల కొరకు ఖాదీ దుస్తులు కొనుగోలు చేసి ధరించాలని ఆయన అన్నారు. "జాతి కోసం ఖాదీ-ఫ్యాషన్ కోసం ఖాదీ, ఖాదీ వస్త్రాలు- ధరించాలి, ప్రోత్సహించాలి." అనే నినాదాలతో ఛాత్రోపాధ్యాయులు ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు సి.ఏ. సోమయాజులు, ఎస్. త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.






Before you read the story

Do you know any holy men or women?
What makes them holy?
Are they holy because they pray to God?
Or are they holy because they always do what is right?
Now read the story

Once upon the time, there was a very holy man. He lived in the city, and every day he went to the mosque five times to pray. But the city was big, and there were many people in the streets.
"This place is very noisy," the holy man thought. "I can't pray to God here. I must go to a quiet place, far away from the city."
So the holy man went out of the city. He walked for a long time. At last, he came to a high wall. There was an orchard of fruit trees on the other side of the wall.
"This is a fine orchard, with many fruit trees," thought the holy man. "Those guavas and bananas look delicious, and I am very hungry."
A stream of water was running out of the orchard. The holy man looked at it.


"What's that yellow thing in the water?" he thought. "0h, it's a guava. It's outside the orchard, and no one can see me. I will eat it."
So the holy man took the guava out of the stream and ate it.
Soon it was time to pray and the holy man began to wash himself in the stream. But then he began to think.
"Why did I eat that guava?" he asked himself. "It wasn't mine. It belonged to the owner of the orchard. I did a bad thing. I must go to the owner of the orchard, and I must tell him I am sorry."
So the holy man found the gate of the orchard and he went inside. The orchard was very big, with many guava and banana trees.
In the middle of the orchard there was a big house. The owner of the orchard was coming out of the house.

The holy man went up to him. "Excuse me, sir. I want to tell you something," he said. "I found a guava in the stream outside your orchard. I was hungry and I ate it. But it was your guava. I was stealing it from you. Please forgive me."
The owner of the orchard looked at him.
"No," he said. "I can't forgive you. You did a bad thing. Now you must do something for me."
"What must I do?" the holy man said.
"You must marry my daughter," said the owner of the orchard. "My daughter has no eyes and she cannot walk. But if you marry her, I will forgive you. If you do not marry her, I will not forgive you."
The holy man was sad.
"This is a big price to pay for a small mistake," he thought, but he said to the owner, "Yes, I agree. I will marry your daughter. Let me see her now."
"No," said the owner of the orchard. "First you must marry her. Then you can see her."
So the holy man married the orchard owner's daughter. She was covered with a veil, and he could not see her.
"Now," said the orchard owner. "My daughter is your wife. Take off the veil and look at her."
The holy man took off his wife's veil. "Oh!" he said. "But - but you are beautiful! Are you blind? No, you can see! Are you lame? No, you can walk! But your father said, 'My daughter has no eyes and no legs.'"
The owner of the orchard smiled at him.
"You did not understand me," he said. "This was my meaning. My daughter has no eyes for bad things. She never looks at them. And she cannot walk in bad places. She always follows the path of goodness. I was looking for a holy man to be her husband, and now, my dear son-in-law, I have found one."
And from that day, the holy man lived with his wife and her father, and they were very happy.




అక్టోబర్ 7న విశాఖపట్నం జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ పోటీలు జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో డీఎల్ఓ కార్యాలయ ప్రాంగణంలో జరిగాయి. విశాఖపట్నం జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి నివారణ అధికారి డాక్టర్ సిహెచ్. పూర్ణేంద్ర బాబు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులందరూ పాఠశాల స్థాయి నుండి సంక్రమణ వ్యాధుల గురించి అవగాహన చేసుకోవాలని హెచ్ఐవి ఎయిడ్స్ వంటి వ్యాధులు వ్యాపించకుండా తగిన జీవన నైపుణ్యాలను అలవర్చుకోవాలని అన్నారు జిల్లాలో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిర్వహించి వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రోగ్రాం మేనేజర్ శ్రీమతి కే.వీ.ఆర్. శైలజ, సూపర్వైజర్ శ్రీ వి. వీరభద్రరావులు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా నుంచి జట్టుకు ఇద్దరు విద్యార్థులు చొప్పున 10 జట్లు పాల్గొన్నారు. వీరిలో పెందుర్తి నందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థులు డి. చేతన్ సాయి, ఆర్. గ్రీష్మ లు విజేతలుగా నిలిచి ప్రథమ బహుమతిగా రూ. 5000/- గెలుచుకున్నారు. రెండో బహుమతిగా నడుపూరు నందలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వి. కార్తీక్, టి. నవ్యశ్రీలు రూ. 4000/- రూపాయలు బహుమతిగా గెలుచుకున్నారు. మూడవ బహుమతిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి కు చెందిన పదవ తరగతి విద్యార్థులు వి. జస్వంత్, పి. దిల్లేశ్వరరావులు రూ. 3000/- బహుమతి పొందారు. నాలుగో బహుమతిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కిరెడ్డిపాలెం కు చెందిన సిహెచ్. కుమార్ తేజ, ఎస్. చరణ్ తేజ లు రెండు వేల రూపాయలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సరిపల్లి నందలి జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ మెట్ట వెంకట విశ్వేశ్వర రావు కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ ఎస్. బాబురావు వైద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






Teaching, one of the largest of all professions, employs nearly 9.7 million teachers in India (UDISE+) and still, there is a deficit of 1 million teachers. The demand for high-quality teachers is ever increasing. As the needs of society are changing over time, the role, the method, and the structure of teaching kept on progressing. This was led by the continuous evolution of the education system and teacher education.

Professional development is a vital part of any career. As a teacher, professional development helps us to reflect on our teaching practices, build new skills, come up with different classroom strategies, and generally stay ahead of the rest.

The concept of professional development for teachers is nothing but investing in yourself.

Teacher Professional Development aims to improve teachers and their practice by adopting a holistic approach to developing the teacher as a professional practitioner. It is an ongoing process that supports continuous development of practice throughout the whole of a teacher's career.

What is a Profession?

Profession is an economic activity that requires special knowledge and skill to be applied by individuals to earn their living.

**CHARACTERISTICS OF A PROFESSION**

Great responsibility.
Accountability.
Based on specialized, theoretical knowledge.
Institutional preparation.
Autonomy. Clients rather than customers. Direct working relationships. Ethical constraints.

What is the professional development of a teacher?

Teacher professional development involves a continuous process of reflection, learning and action to further a teacher's knowledge and skills, leading to enhanced teaching practices that positively impact on students' learning. "Professional development of teachers is not an event, rather it is a continuous process."

The purpose of professional development is to give professionals the opportunity to learn and apply new knowledge and skills that can help them in their job and further their career. Professional development is all about building your skill set and knowledge base for your field.

**What Are the Five Stages of Professional Development?**

Establish a knowledge base.
Imagine entering a world of possibilities where the cornerstone of your professional development journey lies. ...
Reflection on Your Practice: ...
Change your practice: ...
Gaining and Sharing Expertise: ...
Conclusion:
The 5 Ps of teaching.
The Five Ps of Effective Professional Development re
Purpose,
Personalization,
Priority,
Passion,
Professional learning.

Why Professional Development is Important for Teachers?

Professional development gives teachers a chance to be students again. Professional development helps ensure the best learning outcomes for students, which must be the number one priority for any good classroom teacher. Here are six reasons why educators need to invest in professional development.

Be a better teacher.
Stay on top of education research.
Enjoy your teaching job more.
Adjust to changes in the education environment.
Adapt to policy changes in education.
Connect with the teaching community.

Teacher professional development involves a continuous process of reflection, learning and action to further a teacher's knowledge and skills, leading to enhanced teaching practices that positively impact on students' learning.

Research in education has helped us better understand how students learn effectively. The shift from a traditional teacher-centered classroom to a student-centered classroom can be largely attributed.

Need of professional development for teachers: -

The purpose of professional development is to give professionals

the opportunity to learn and apply new knowledge and skills that can help them in their job and further their career. Professional development is all about building your skill set and knowledge base for your field.

• Expanding knowledge domain of subjects
• Due to changing pedagogy
• Increasing involvement of media
• Focus of use of ICT
• Enactment of policies and schemes
• Meeting demands of society and nation

No matter how long you've been teaching, it takes years of experience, dedication, and continuous self-improvement. You can become the best version of yourself from continuing professional development. Ask even the most respected teachers you know, and they'll say that great teachers aren't born that way.

There my be luck in getting a good job but there is no luck in keeping it. However, the absence of continuous professional development is one of the reasons we see incompetent students and falling education standards. Education is a learning cycle without an end. TPD helps teachers to find new and better ways of reaching all learners. It takes continuous learning, unlearning and relearning for any educator to remain skillful and up to date.

15 Professional Development Skills for Modern Teachers: -

Here are 15 21st century professional development skills, or as we like to call them, "modern skills," that today's teachers should possess.

1. Adaptability
2. Confidence
3. Communication
4. Team Player
5. Continuous Learner
6. Imaginative.
7. Leadership.
8. Organization.
9. Innovative
10. Commitment
11. Ability to Manage Online Reputation
12. Ability to Engage
13. Understanding of Technology
14. Know When to Unplug
15. Ability to Empower

In this modern, digital age, teachers need to be flexible and able to adapt to whatever is thrown their way.

Every teacher needs to have confidence, not only in themselves but in their students and their colleagues as well. A confident person inspires others to be confident, and a teacher's confidence can help influence others to be a better person.

Being able to communicate with not only your students but with parents and staff is an essential skill.

When you work together as a team, it provides students with a better chance to learn and have fun.

Networking with other teachers (even virtually) and solving problems together will only lead to success.

Teaching is a lifelong learning process. The world is always changing, along with the curriculum and educational technology, so it's up to you, the teacher, to keep up with it. The most effective tool a teacher can use is their imagination. Teachers need to be creative and think of unique ways to keep their students engaged in learning.

'Every teacher needs to improve, not because they are not good enough, but because they can be even better'. Teachers' expertise can also be developed through formative feedback within a professional learning environment that teachers use with their own learners.

**What are the benefits of professional development?**

Upskilling allows for more and better opportunities in your career.

Gain confidence in your work with more knowledge and understanding.

Become an expert in your field or passion.

Get to know more people from a broader network.




Enhances your professional reputation.

Remain challenged in your role and avoid complacency.

It Sets Teachers Up for Success in The Classroom

It Exposes Teachers to New Ideas and Theories of Education

It Helps Teachers to Set and Achieve Goals

It Improves Teacher Organization and Planning

It Helps Teachers Deliver Better Learning Outcomes for Students

It Helps District Administrators Lead More Effectively

It Improves Engagement for Both Students and Teachers

It Increases Teacher Job Satisfaction and Improves Retention

It Improves Quality.

Finally, Teachers should have three loves:
love of learning,
love of learners,
love of bringing the first two loves together.

***.....SURYA PRAKASH. SUSARLA***.




# 'జ్ఞాన జ్యోతి' జిల్లా రిసోర్సు పర్సన్ల శిక్షణ కార్యక్రమాలు

అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల ఫౌండేషన్ లిటరసి మరియు న్యూమరసి సర్టిఫికెట్ కోర్స్ 'జ్ఞాన జ్యోతి' నిర్వహణ నిమిత్తమై ప్రాంతీయ స్థాయి జిల్లా రిసోర్స్ పర్సన్ల శిక్షణా కార్యక్రమం మొదటి స్పెల్ అక్టోబర్ 9 నుండి 14 వరకు విశాఖపట్నం షీలా నగర్ నందలి మిలీనియం స్కిల్ ట్రైనింగ్ సెంటర్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా జోన్ 1 రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి ఎం. జ్యోతి కుమారి గారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో విద్యార్థుల



యొక్క అభ్యసనా సామర్థ్యాలు సరాసరి కంటే తక్కువగా ఉంటున్నాయని, వీటిని అభివృద్ధి పరచడం కొరకు పూర్వ ప్రాథమిక తరగతుల నుండి విద్యార్థుల లో స్థిరమైన పునాది కల్పించడం కొరకు అంగన్వాడీ కార్యకర్తలకు సర్టిఫికెట్ కోర్సును విద్యాశాఖ, ఐసిడిఎస్ మరియు ప్రథమ్ సంస్థతో స్వయుక్తంగా శిక్షణా కార్యక్రమం రూపొందించి అమలు చేయడం



జరుగుతుందని అన్నారు. మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి చిన్మయి దేవి గారు మాట్లాడుతూ పిల్లల్లో భాషా గణితంలో



నైపుణ్యాలతో పాటు మేధో వికాసం భౌతిక వికాసం కలిగే విధంగా కృత్యాలు ఏర్పరుస్తూ అభివృద్ధి పరచవలసిన ఆవశ్యక ఉందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ



మాట్లాడుతూ చిన్నారి బాలలను మనం ఎంతగా ప్రేమిస్తే అంతగా మరింత చేరు అవుతారని అప్పుడు వారికి అభ్యసన కల్పించడం మరింత సులువు అవుతుందని, ఉపాధ్యాయులు ఐసిడిఎస్ సూపర్వైజర్లు తరువాత శిక్షణలో అంగన్వాడీ కార్యకర్తలను ఉత్తమ ఉపాధ్యాయులుగా ప్రేరేపించాలని అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో



విశాఖపట్నం ఐసిడిఎస్ పిడి శ్రీమతి డి. వెంకటేశ్వరి, సమగ్ర శిక్ష ఏపీసి బి. శ్రీనివాసరావు, డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్, కీ రిసోర్స్ పర్సన్ లు తదితరులు



పాల్గొన్నారు. అక్టోబర్ 14 వరకు శిక్షణా కార్యక్రమాలు వివిధ కృత్యాలు, బృంద కార్యక్రమాలు, అభ్యసన సామాగ్రి మేళ, సాంస్కృతిక కార్యక్రమాలు, మాదిరి బోధనాభ్యాసన కార్యక్రమాలు, అంగన్వాడీ మేలా తదితర అంశాలతో విజయవంతంగా సాగింది. ముగింపు



కార్యక్రమంలో విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ జ్యోతి కుమారి గారు సమగ్ర శిక్ష ఏపీసి బి శ్రీనివాస్ రావు గారు జిల్లా రిసోర్స్ పర్సన్ల అభ్యసన తీరును

ప్రశంసించారు. శిక్షణ ధ్రువపత్రాలను అందజేశారు.





‘జ్ఞాన జ్యోతి’ డిఆర్పీల ఆరు రోజుల శిక్షణ రెండవ విడతను అక్టోబర్ 30 న ‘సమగ్ర శిక్ష’ రాష్ట్ర పథక సంచాలకులు శ్రీ బి. శ్రీనివాస్ IAS గారు విశాఖపట్నం నందలి మిలీనియం స్కిల్ ట్రైనింగ్ సెంటర్లో జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వివిధ సర్వేలలో ఆంధ్రప్రదేశ్ బాలల యొక్క రీడింగ్, రైటింగ్ నైపుణ్యాలు దిగజారడాన్ని సూచిస్తున్నాయని, ఉపాధ్యాయులు వీటిని గుర్తించి పునరంకితమై పనిచేసిన నాడు పిల్లల్లో అభ్యసనా స్థాయిలు మెరుగుపడ తాయని అన్నారు.




ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాలల విద్యార్థుల వ్యక్తిగత విద్యాభివృద్ధి బాధ్యతను తీసుకొని. పాఠశాలను తాను స్వంత పరచుకొని విధి నిర్వహణలో చొరవ చూపిన నాడు ఏ విద్యార్థి వెనుకబాటు తనం కలిగి ఉండదని, జ్ఞాన జ్యోతి డిఆర్పిల శిక్షణను కూడా అందుకు వినియోగించుకోవాలని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను మొదటిగా తమ పాఠశాలలలో ప్రయోగాత్మకంగా అమలుపరిచి మంచి ఫలితాలు పొంది, తద్వారా అంగన్వాడీ కార్యకర్తల శిక్షణలో విదియవంతం సాధించాలని అన్నారు. ఈ



శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఆర్జెడి శ్రీమతి ఎమ్. జ్యోతి కుమారి, విశాఖపట్నం డీఈవో శ్రీ మతి ఎల్. చంద్రకళ, విశాఖ జిల్లా సమగ్ర శిక్ష ఏ. సి. పి. శ్రీ బి. శ్రీనివాసరావు, ఐ.సి.డి.ఎస్. పి.డి. శ్రీమతి డి. వెంకటేశ్వరి, డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్, ప్రధం సంస్థ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సురేశ్, విశాఖపట్నం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ జె. లక్ష్మి, అనకాపల్లి జిల్లా ఏ.ఎం.ఓ. శ్రీ మురళీమోహన్ పట్నాయక్, కాకినాడ ఏ.ఎమ్.వో. శ్రీ యమ్.వి. రామ రెడ్డి, విశాఖపట్నం అనకాపల్లి జిల్లాల సమగ్ర శిక్ష జి.సి.డి.ఓ.లు ఖలిసాబేగం, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



***




**C.A. Somayajulu, Lecturer, DIET, Bheemunipatnam participated in School Health & Wellness Programme in Bengaluru from 27.10. 2023 to 29.10.2023**




1979-80 బ్యాచ్ నకు చెందిన టి.టి.ఐ. (ఉపాధ్యాయ శిక్షణ సంస్థ) పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికను డైట్ లో అక్టోబర్ 2 న నిర్వహించారు.




ఈ సందర్భంగా వివిధ ప్రాంతాలలో జిల్లాలలో స్థిరపడిన అలనాటి స్నేహితులందరూ డైట్ ప్రాంగణంలో సందడి చేశారు. వారు 43 సంవత్సరాల క్రితం ఛాత్రోపాధ్యాయ దశలో వారు చదివిన తరగతి గదులు, డైట్ ప్రాంగణాన్ని సందర్శించి మధుర స్మృతులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ మాట్లాడుతూ 4 దశాబ్దాల క్రితం ఉపాధ్యాయ విద్యను పూర్తి చేసుకుని, జీవితంలో స్థిరపడి, ఇన్నేళ్ల తర్వాత మరలా కలుసుకోవడం అత్యంత ఆనంద దాయకమైన క్షణాలని, అవి పొందిన మీరందరూ ధన్యులని అన్నారు.



1979-80 కాలంలో పనిచేసిన అధ్యాపకులలో ప్రస్తుతం ఉన్న శ్రీ వెంకటరావు గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారిని సన్మానించి ఆశీర్వాదాలు తీసుకోవడం అత్యంత ఉన్నత విషయమని అన్నారు అనంతరం ముఖ్య అతిథిని డైట్ అధ్యాపకులను సన్మానించారు. అనంతరం ముఖ్యఅతిథి శ్రీ వెంకటరావు గారు మాట్లాడుతూ ఆనాడు నాటి విద్యార్థులు నేటి సభలో ఉపాధ్యాయులతో నాటి అనుభవాలను జ్ఞాపకం చేసుకుంటూ మాట్లాడారు. తనను గుర్తుపెట్టుకుని పిలిచి సత్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.



మధ్యాహ్నం తాము పనిచేస్తున్న వివిధ రంగాల గురించి తమ అనుభవాల ను వివరిస్తూ తమ పూర్వ విద్యార్థుల సంఘ భవిష్యత్తు కార్యాచరణను రూపొందించు కున్నారు. స్టెయిన్లెస్ స్టీల్ తో తయారు చేసిన డైట్ నేమ్ బోర్డు ను డైట్ కు బహూకరించారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు శ్రీ మృత్యుంజయ రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాజారావు, అప్పారావు, ఏసుదాసు, వరప్రసాదమ్మ, కల్యాణి డైట్ అధ్యాపకులు గొట్టేటి రవి, సారిపల్లి త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు.



# డైట్ లో జాతీయ ఐక్యతా దినోత్సవం



భారతదేశ శక్తి భారతీయుల ఐక్యతలోనే ఉందని డైట్ ప్రిన్సిపాల్ లండా సుధాకర్ అన్నారు. భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో మంగళవారం జాతీయ ఐక్యత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



భారతీయుల ఐక్యంతో పోరాటం చేయడం వల్లనే స్వరాజ్యం సిద్ధించిందని, దేశం అభివృద్ధితో, ప్రగతి పథంలో పయనించాలంటే అందరి ఐక్యత అవసరమని అన్నారు. నేటి సమాజంలో కుల, మత, వర్గ, ప్రాంతీయ, రాజకీయ విధ్వేషాలతో అనైక్యతకు బీజాలు పడుతున్నాయని, వాటిని కూకటి వేళ్ళతో పెకలించి ఐక్యత సాధించే బాధ్యత యువతరం పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకులు ఐక్యత ప్రతిజ్ఞను చేశారు. కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి ఏ. గౌరీ శంకర్రావు,



వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు జే. మాధవి, ఎం. మహాలక్ష్మి, పి. హరిణి, బైజ్యూస్ జిల్లా నోడల్ అధికారి సత్య మహేష్ తదితరులు పాల్గొన్నారు.




భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామ అంగన్వాడి-1 ను సందర్శించిన డైట్ అధ్యాపకులు

November 2023 Edition








# భీమిలి డైట్ సమాచార స్రవంతి

పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163

PRIVATE CIRCULATION ONLY